THE ANDHRA PATRIKA - MADRAS

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0లు. ప్యాకింగ్‌పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మద రాసు 1

ఆంధ్రపత్రిక

3/8/143

శ్రీమద్భగవద్గీత
గ్రంథకర్త
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
అరవ ముద్రణము
వెల రు 4-0-0 పోస్టేజి రు 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No. M, 1118 సంపుటం 38 సంచిక 276 FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO మంగళవారం 8-1-1952 వెల 1 అణా, పోలీ 0-1-2

మద్రాసు అసెంబ్లీకి ఇప్పటికి 31 మంది సభ్యుల ఎన్నిక

ఇండియా. పర్షియాల మధ్య వాణిజ్యం

ఒడంబడిక జరుపుకునే విషయమై రాయబార కార్యాలయ సందేశం

టెహరాన్, జనవరి 6 పర్షియాతో వాణిజ్యఒడంబడిక జరుపుకునే నిమిత్తం సంప్రదింపుల కొరకు కేంద్ర వాణిజ్యశాఖ ప్రతినిధి ఒకరిని పంపమని భారతప్రభుత్వాన్ని అర్థిస్తూ ఇక్కడి భారత రాయబార కార్యాలయం తమకు ఒక తంతివార్త పంపినది

ఈ తంతి యుద్ధకాలమున్న వాణిజ్యానికి ఉన్న ప్రతిబంధకాలపై పర్షియా ప్రభుత్వ ఆర్థిక శాఖతో భారత రాయబార కార్యాలయం చర్చించినది అ చర్చల పర్యవసానంగానే కేంద్ర వాణిజ్యశాఖ ప్రతినిధిని పంపమని కోరుతూ తంతివార్త పంపడానికి రాయబార కార్యాలయం నిశ్చయించినది

భారత ప్రభుత్వానికి పంపిన తంతి వార్తలో ఈ ఉభయదేశాల మధ్య వాణిజ్యానికి ఈ కింద సూచించిన ప్రతిబంధకాలు ఉన్నట్లు తెలియ పరచడమైనది -(1) పర్షియాలో తయారయ్యే కొన్ని సరకులు ఇండియాకు ఎగుమతి కావడానికి ఉన్న చిక్కులు (2) ఇండియాలో నివసిస్తున్న పర్షియనులకు పర్షియాకు సరకులు ఎగుమతి చేయడానికి గాను అనుమతులు లభించక పోవడము.
(8)పర్షియాకు కొన్ని సరకులు ఎగుమతి చేయకూడదని ఇండియా నిషేధించడము. (4) పర్షియా సరకులపై ఇండియా విధించిన దిగుమతి సుంకాలు (5) నికరాలకు రెన్సీలో ఇరుదేశాలకు కొమ్ము పంపడంపై భారత ప్రభుత్వం విధించిన నిర్బంధాలు. (6) ఇండియాకు ఎగుమతిచేసే సరకులకన్న ఇండియానుండి పర్షియా దిగుమతిచేసే సరకులు ఎప్పుడూ అధికంగా ఉంటూ ఉండడము

పర్షియా ప్రభుత్వ ప్రతికూలపక్ష తీర్మానానికి మజ్లిస్ ఆమోదం

డిసెంబరు ఎన్నికలు సక్రమంగా జరగలేదని తిరిగి ఎన్నికలు జరగాలని ప్రతిపక్షవాదం

టెహరాన్, జనవరి 6: డిసెంబరు 18 వ తేదీని పర్షియాలో ప్రారంభమైన ఎన్నికలు చెల్లవని ప్రకటిస్తూ, వాటిని రద్దుచేసి, తిరిగి ఎన్నికలు ప్రారంభించాలని కోరుతూ ప్రభుత్వ వ్యతిరేకపక్షం ప్రతిపాదించిన బిల్లును పార్లమెంటు ప్రతినిధులసభ నేడు ఆమోదించినది. ఈ బిల్లు అంతిమంగా నెగ్గినట్లయితే ఎన్నికలు తిరిగి ప్రారంభం కావచ్చు

ప్రధానమంత్రి డా॥ మహమ్మద్ మొసాదిక్‌కు ప్రతికూలంగా ఉన్న ప్రతినిధులు ఈబిల్లును ప్రవేశపెట్టారు కొత్త ఎన్నికలను పార్లమెంటు పర్యవేక్షణాధికారాలక్రింద జరపాలని కూడా వారు వానిలో కోరారు. ప్రస్తుతం వివిధ నియోజక వర్గాలలో కలుగజేసిన స్థానిక సంఘాలపర్యవేక్షణక్రింద ఎన్నికలు జరుగుతున్నవి

వ్యతిరేక పక్షపుబిల్లు ఆమోదింపబడిన తిరువాత జరిగిన పార్లమెంటు రహస్య సమావేశంలో ఇప్పటి ఎన్నికలను రద్దుచేయాలని చాలమంది ప్రతినిధులు కోరారు ఈ ఎన్నికలలో డాక్టర్ మొసాదిక్ అనుయాయులకు మెజారిటీ లభిస్తుందని తెలుస్తున్నది ఇవి చాల కొలలవరకు ముగియవు

టెహరాన్ రేడియోద్వారా వ్యతిరేక పక్షాలవారు తమ ప్రచారం సాగించడమూ డిసెంబరు 18 వ తేదిని ప్రభుత్వం ఉత్తర్వుచేసినది. వ్యతిరేకపక్షపు నాయకుడు జమాల్ ఇమామీ ప్రసంగించడానికి కొలది నిమిషాలు ముందుగా ఆ ఉత్తర్వు జారీచేయడమైనది డిసెంబరు 80 వ తేదివరకు జరిగిన ఎన్నికల సంఘర్షణలలో పలుగురు మరణించారు 106 మందికి గాయాలు తగిలినవి పోలింగు ప్రారంభమైన ఒక్క జిల్లాలోను తిరిగి పోలింగు ప్రారంభించమని ఉత్తర్వు చేయడంకూడా జరిగినది

భారత దేశంలో శాస్త్రీయ విజ్ఞానాభివృద్ధి

డా. భట్నగర్ అభిభాషణ

కలకత్తా, జనవరి 6 "భారత దేశంలో శాస్త్రీయ విజ్ఞానం పొందుతున్న అభివృద్ధిని చూచి, విదేశాల వారికి ఈ దేశంపై విద్వేషం కుదురుకుంటున్నది ఇండియా అంటే విద్వాన్నీ కుదర్చడానికి ఈ విజ్ఞాన విషయకమైన పరిశోధనలు చాలా పరకు తోడ్పడుతున్నాయి." అని ఇండియన్ సెరిమిక్ సొసైటీ 6వ వార్షిక సమావేశంలో ఉపన్యసిస్తూ భారతి ప్రభుత్వ శాస్త్ర పరిశోధనాశాఖ కార్యదర్శి డా॥ ఎస్. భట్నగర్ ఉద్ఘాటించారు ఈ సొసైటీ వార్షికోత్సవం జాదవ్‌పూర్‌లో జరిగింది

ఇండియా పట్ల ఈ విధమైన విద్వేషం కుదిరిందని చెప్పడానికి డా॥ భట్నగర్ బ్రిటన్ నుంచి, అమెరికా నుంచి ఎంతో మంది పారిశ్రామిక నిపుణులు వచ్చి ఇచ్చట తమ పెట్టుబళ్ళను పెట్టడానికి సంసిద్ధులుఅవుతూ వుండటాన్ని పేర్కొన్నారు. ఈ శాస్త్ర పరిశోధనలు ఎన్నో ఇబ్బందులకులోనవుతున్న మాట నిజమే అయినా, అని పాధించి నపని మాత్రం దేశం పర్యవసానం పారిశ్రామికం అయ్యేందుకు మాత్రం గట్టి దోహదం ఇస్తున్నదని ఆయన నిశ్చయం చేశారు

ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ అధ్యక్షుని పర్యటన

లక్నో, జనవరి 6 ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెసు అధ్యక్షుని పర్యటనం జనవరి 15 వ ప్రారంభమై, 21 వాటికి ముగుస్తుంది. ఆయన రాష్ట్రమంతా పి లో ఎన్నికల ప్రారంభ మౌతాయి

ఈ ఏడు లోపాలలో నెహ్రూ యు పి లో 8 చోట్ల పైర్య ప్రాంతంలో పర్యటిస్తారు రాష్ట్రంలో వున్న 41 జిల్లాల్లోను 26 జిల్లాల్లో పెద్ద పెద్ద బహిరంగ సభలు 88 దాకా ఈ సందర్భంలో జరుగుతాయి అలాగే రాష్ట్రానికి తేల్, పెట్రోలియం జిల్లాలుతప్ప అన్ని జిల్లాలు ఆయన పర్యటిస్తారు. యీ మూడు జిల్లాల్లోను ఫిబ్రవరిలో గాని ఎన్నికలు జరగవు

ఈజిప్టు రాజకీయ పరిస్థితిపై ప్రధాని నహాస్‌పాషా ప్రకటన

ప్రభుత్వవిధానంపై లిబరల్ పార్టీ విమర్శ

కైరో, జనవరి 6: ఈజిప్టు మంత్రివర్గం నేడిక్కడ సమావేశమై నాలుగు గంటలసేపు చర్చించినది సమావేశానంతరం పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ "ఈజిప్టు రాజకీయ పరిస్థితి చాలా బాగా ఉన్న"దని ప్రధాని నహాస్‌పాషా చెప్పారు

కొన్ని ప్రకటన విడరించడానికి, మంత్రివర్గం ఏయే విషయాలపై దర్శించినదీ తెలియపరచడానికి ప్రధానమంత్రి నిరాకరించారు

పాకిస్థాన్‌తో క్రిందటి ఏడాది ఆగస్టు 28 వ తేదీని జరుపుకున్న సహకారాన్ని అమలుపరుస్తూ జారీచేసే రాజకీయం కుదుపుయిదాను మంత్రివర్గం ఆమోదించినదని కాకాలిక విదేశాంగమంత్రి ఇబ్రాహీమ్ ఫరాగ్ పాషా చెప్పారు ఈజిప్టు,స్వీడ్లర్లాండులమధ్య ప్రత్యక్షరూపకపు ఏర్పాటు సంబంధించిన ప్రత్యేక ఒడంబడికకు కూడా మంత్రివర్గం ఆమోదించినట్లు ఆయన చెప్పారు

జనరల్ ఎర్ స్కైన్ ప్రకటన

ఇస్మాయిలియా, జనవరి 6 ఇటీవల ఈజిప్షియుల గృహాలు నిర్మూలించబడిన కాలీ అబ్దుల్ గ్రామాన్ని ఖాళీచేసి, సంపూర్ణంగా మూసివేయడం జరగుతుందని సూయజ్ ప్రాంతంలోని బ్రిటిష్ సైన్యాల అధిపతి జనరల్ సర్ జార్జి ఎర్ స్కైన్ నేడు ప్రకటించారు బ్రిటిష్ సైనిక స్థావరంనుండి సూయజ్‌లోని నీటి సరఫరా కేంద్రానికి సురక్షితమైన రహదారి నిర్మించడానికై బ్రిటిష్ సైన్యాలు ఆ గ్రామంలో కొన్ని గృహాలను నిర్మించినవి. తిరిగి గృహాలను తమ కేంద్రంగా చేసుకుని, ఈజిప్షియన్ నివాసవాసులవారు బ్రిటిష్ సైన్యాలపై తుపాకీకాల్పులు ప్రారంభించారు

ఈజిప్షియన్ సైన్యాలతో సంఘర్షణ

కైరో, జనవరి 6 ఈజిప్షియన్ సైన్యాలపై తుపాకీకాల్పులు జరిపినట్లు ఈజిప్షియనులను పట్టుకుని, కండలకు తుపాకులు కాల్చి చంపివట్లు వాఫ్దు పార్టీ పత్రిక "అల్ బలాఘ్" ప్రకటించినది ఆ ఈజిప్షియనులు బ్రిటిషు గూఢచారులుగా పనిచేస్తూ ఈజిప్షియన్ పోలీసులతోను, కరూరులతోను పోరాటానికి దిగారని ఆ పత్రిక ఆరోపించినది

లిబరల్ కాన్‌స్టిట్యూషనల్ పార్టీ విమర్శ

ఆంగ్లో ఈజిప్షియన్ సంధి రద్దు చేయడం ఫలితంగా ఏర్పడిన పరిస్థితిని ఎదుర్కొనడానికి ఈజిప్టు ప్రభుత్వం తగిన దర్యాప్తేమీ జరుపలేక పోయినదని లిబరల్ కాన్‌స్టిట్యూషనల్ పార్టీ ఈ రోజున అభిప్రాయపడినది సూయజ్ కాలువ ప్రాంతంలో బ్రిటిష్ సైన్యాలు జరుపుతున్న దురాక్రమణ దర్యాప్తులపట్ల కూడా ఈ పక్షం తన నిరసన వెల్లడి చేసినది

"కాశ్మీర్‌లో పశ్చిమరాజ్యాల వ్యూహాన్ని ఛేదించాలి"

సంస్థాన ప్రజలకు రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుని ఉద్బోధ

శ్రీనగర్, జనవరి 6 ఆంగ్లో-అమెరికన్ బృందంవారు కాశ్మీర్ విషయమై చేస్తున్న ఎత్తులను పడగొట్టడానికి కాశ్మీర్ పరిరక్షణకు ప్రజలు పదుములు కట్టుకోవాలని కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడు షేఖ్ మొహమ్మద్ పాదిక్ పోహార్ లో జాతీయ మహాసభ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఉద్ఘాటించారు

కాశ్మీర్ విషయమై ఆంగ్లో అమెరికన్ ముఠాభావాలు ఎట్లావున్నాయో వివరిస్తూ సాధ్యమైతే వారు ఇది పాకిస్థాన్‌కు చెంది పోగలట్లు, అసాధ్యమైతే ప్రత్యేక రాజ్యంగా వుండిపోగలట్లు చూడాలని చూస్తున్నారని షేఖ్ పన్నుతున్న ఈ రెండు పథకాలలోను కాశ్మీర్ జనాభా పడిపోవాదని ఆయన అన్నారు.

కాశ్మీర్ ప్రజలకు ఒక్కటే మార్గం వుంది అది ఇండియాలో తిరుగులేని విధంగా చేరిపోవడం ఆటిఆశయాన్ని సాధించడంలోనే కాశ్మీర్ ప్రజల గౌరవ మర్యాదలన్నీ నిలిచివున్నాయి అని షేఖ్ సూచించారు

ఈ మహాసభ కార్యకర్తల సభలో ఒక తీర్మానం ఆమోదింపబడింది కాశ్మీర్‌యొక్క పర్యాధికారాలు రాజ్యాంగ పరిషత్తులో నిర్దిష్టమైనవున్నాయి ఈ పరిషత్తు అధికారాన్ని తప్ప ఏ ఇతర అధికారాన్ని కాశ్మీర్ ప్రజలు గుర్తించరు అని ఈ తీర్మానంలో ఉద్ఘాటించబడింది.

ఆంధ్రలో కాంగ్రెసేతర పక్షాలకు ఏడు స్థానాలు

రాష్ట్రం మొత్తంమీద 16 మంది కాంగ్రెస్ అభ్యర్థుల విజయం

మద్రాసు, జనవరి 7 నేటి సాయంత్రంవరకూ తెలిసిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలనుబట్టి కాంగ్రెసుకు 16 స్థానాలూ, మిగతా పార్టీ లన్నింటికీ కలిపి 15 స్థానాలూ లభించినట్లు తెలుస్తున్నది. ఆంధ్రప్రాంత ఫలితాలనుబట్టి ఇప్పటికి కాంగ్రెసుకు తూర్పు గోదావరిలో 2 స్థానాలు, బళ్లారిజిల్లాలో మూడు స్థానాలు వచ్చినట్లు తెలుస్తున్నది

కృషికార్‌లోక్ పార్టీకి మూడు, కమ్యూనిస్టుపార్టీకి మూడు, ప్రజాపార్టీకి ఒకటి లభించినవి అనంతపురం నియోజకవర్గంలో వోట్ల లెక్కింపు ఇప్పటికింకా పూర్తికాలేదు ఇవాళకూడా వోట్ల లెక్కింపు జరుగుతూనేవుంది

ఆంధ్రలో మరి నాలుగు ఎన్నికల ఫలితాల ప్రకటన

మద్రాసు, జనవరి 7 ఈ వేళ ప్రకటింపబడ్డ ఫలితాలను బట్టి ఆంధ్ర ప్రాంతంలోను మద్రాసు శాసనసభకు కాంగ్రెసు మరి రెండుస్థానాలను సంపాదించింది బళ్ళారిజిల్లా రాయదుర్గ నియోజక స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి జి. నాగభూషణంగారు, తూర్పు గోదావరి జిల్లా పామర్రు నుంచి కాంగ్రెస్ అభ్యర్థి ఎస్. టి. పట్టాభిరామారావుగారు ఎన్నిక అయినారు.

రాయదుర్గం-కాంగ్రెస్

రాయదుర్గంనుంచి ఎన్నిక అయిన జి. నాగభూషణంగారికి 20812 వోట్లు స్వతంత్ర అభ్యర్థి చిన్న బసప్పగారికి 14,544 వోట్లు వచ్చినవి ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులకు డిపాజిట్ పోయినది

పామర్రు-కాంగ్రెస్

తూర్పు గోదావరిజిల్లా పామర్రు నుంచి ఎన్నిక అయిన కాంగ్రెసు అభ్యర్థి ఎస్ టి పి పట్టాభిరామారావుగారికి 28,405 వోట్లు, కమ్యూనిస్టు అభ్యర్థి పి పి రామన్నగారికి 21,879 వోట్లు వచ్చినవి. స్వతంత్ర అభ్యర్థి వీరభద్రరావుగారి డిపాజిట్ పోయింది

కోవూరు-కమ్యూనిస్టు

నెల్లూరుజిల్లా కోవూరు నుంచి కమ్యూనిస్టు అభ్యర్థి బసిరెడ్డి కోటిరయ్యగారు ఎన్నిక అయినారు ఆయనకు 25,485 వోట్లు, కాంగ్రెస్ అభ్యర్థి బి కోటి రెడ్డిగారికి 9290 వోట్లు వచ్చినవి పలువురు స్వతంత్ర అభ్యర్థులకూ, ఒక పోటీలోని అభ్యర్థికీ డిపాజిట్లు పోయినవి

హోసూరు-కాంగ్రెసు

కాంగ్రెస్ అభ్యర్థి డా॥ ఆర్. వాగన్నగౌడ్‌గారు హోసూరు పేటనుంచిఎన్నికయినారు. ఆయనకు 26,339వోట్లు, స్వతంత్రఅభ్యర్థి వై. సుబ్బేశ్వరప్పగారికి 10,849 వోట్లూ వచ్చినవి పోటీలోనున్న, షెడ్యూల్డుకాస్ట్స్ అభ్యర్థుల డిపాజిట్ పోయింది

మద్రాసులో మరికొన్ని స్థానాల ఫలితాలు

మద్రాసు, జనవరి 6: ఈ వేళ మద్రాసు శాసనసభకు మరి 7 ఫలితాలు ప్రకటింపబడినవి అందులో రెండు కాంగ్రెసువి, రెండు కమ్యూనిస్టులవి, రెండు ప్రజాపార్టీకి, ఒకటి కామన్‌వీల్ పార్టీకి వచ్చినవి

నాత్తూర్-కాంగ్రెస్

రామనాడ్ జిల్లా నాత్తూరు నుంచి కాంగ్రెస్ అభ్యర్థి ఎస్ రామస్వామి వాయుసుగారు ఎన్నిక అయినారు. ఆయనకు 21,038 వోట్లు, స్వతంత్ర అభ్యర్థి కె ఆర్. కె రాజారత్నంగారికి 20,012 వోట్లు వచ్చినవి మరొక స్వతంత్ర అభ్యర్థి డిపాజిట్ పోయింది

అలత్తూరు (జ) కమ్యూనిస్టు

మలబార్ జిల్లా అలత్తూర్ జనరల్ స్థానంనుంచి కమ్యూనిస్టు అభ్యర్థి కె కృష్ణన్ గారు ఎన్నిక అయినారు ఆయనకు 87,042 వోట్లు, స్వతంత్ర అభ్యర్థి రామబాధ అయ్యర్ గారికి 15994, కాంగ్రెసు అభ్యర్థి కలనిమలై గారికి 13706 వోట్లు వచ్చినవి.

అలత్తూర్ (రి) ప్రజాపార్టీ

మలబార్ జిల్లా అలత్తూర్ రిజర్వు స్థానంనుంచి ప్రజాపార్టీ అభ్యర్థి కోరన్ గారు ఎన్నిక అయినారు. ఆయనకు 28181, కాంగ్రెసు అభ్యర్థి ఈశ్వరన్ గారికి 14033 వోట్లు వచ్చినవి జనరల్ రిజర్వు స్థానాలు రెంటిలోనూ పోటీలోని అభ్యర్థులు డిపాజిట్లు పోగొట్టుకున్నారు

బ్రహ్మవార్-ప్రజాపార్టీ

దక్షిణకనరా జిల్లా బ్రహ్మవార్ నుంచి ప్రజాపార్టీ అభ్యర్థి ఎస్ ఎస్ లోకయెయిల్ గారు ఎన్నిక అయినారు ఆయనకు 22,719 వోట్లు, కాంగ్రెసు అభ్యర్థి జగన్నాథదాస్ శెట్టిగారికి 21171 వోట్లు వచ్చినవి.

చెంగమ్-కామన్‌వీల్

ఉత్తర ఆర్కాట్ జిల్లా చెంగమ్ నుంచి కామన్‌వీల్ పార్టి అభ్యర్థి రామస్వామిగౌండర్ ఎన్నిక అయినారు. ఆయనకు 18,415 వోట్లు, కాంగ్రెసు అభ్యర్థికి 7996 వోట్లు, జస్టిస్ పార్టీ అభ్యర్థికి 7484, కమ్యూనిస్టు అభ్యర్థికి 6731 వోట్లు వచ్చినవి

బొంబాయి

బొంబాయి, జనవరి 6 బొంబాయి శాసనసభకు దక్షిణపోలాపూర్-అకల్‌కోట్ జనరల్, రిజర్వు స్థానాలు రెండింటికీ కాంగ్రెస్ అభ్యర్థులే ఎన్నిక అయినట్లు నేడు అభిజ్ఞవర్గాల వల్ల తెలుస్తున్నది

ఒరిస్సా

కటక్, జనవరి 6: నేడు ఒరిస్సా శాసనసభకు మరి ఒక కాంగ్రెస్ అభ్యర్థి, ఒక గణతంత్ర పరిషత్ అభ్యర్థి ఎన్నిక అయినారు.

కటక్ జిల్లా మహంగానుంచి కాంగ్రెస్ అభ్యర్థి మూలాలా మహమ్మద్ అఖార్, చాంపువా (షెడ్యూల్డ్ తెగలవారి స్థానం) నుంచి గణతంత్ర పరిషత్ అభ్యర్థి గురుచరణ్ నాయక్ ఎన్నిక అయినారు.

ఎసెంబ్లీ స్పీకర్ పరాజయం

బరంపురం (గంజాం), జనవరి 7 ఒరిస్సా శాసనసభ స్పీకర్ లాల్ మోహన్ పట్నాయక్ ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి దివాకర్ పట్నాయక్‌చేత ఓడించబడ్డారు. ఈ యెన్నిక ఇచ్ఛాపురం నియోజక స్థానంనుంచి జరిగింది

లాల్ మోహన్ పట్నాయక్ గారు కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేశారు

గెలుపొందిన దివాకర్ పట్నాయక్ గారికి 10852 వోట్లు, లాల్ మోహన్ పట్నాయక్ గారికి 8427 వోట్లు,కృష్ణచంద్ర పండా (స్వ) గారికి 2088 వోట్లు వచ్చినవి పండాగారి డిపాజిట్ పోయింది

మధ్యప్రదేశ్

నాగపూర్, జనవరి 6 మధ్యప్రదేశ్ శాసనసభలో ఈవేళ కాంగ్రెసుకు మరి రెండు స్థానాలు లభించినవి

వార్ధాజిల్లా హింగన్‌ఘాట్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి రామకృష్ణ పాతీలాల్ మొహోతా, నీమార్ జిల్లా బహపూర్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి కంగా చరణ్ దీహారీలాల్ ఎన్నికయినారు

పిల్చార్, జనవరి 7 ఆస్సాం శాసనసభ ఎన్నికల ఫలితాల్లో మొదటిది నేడు ప్రకటించింది పిల్చార్ నియోజక స్థానంనుంచి స్వతంత్ర అభ్యర్థి ప్రాణ్ మెధాబలీల్లస్కార్ ఎన్నిక అయినారు.

మంచూరియా గ్రామాలపై అమెరికన్ విమానాల దాడి

పెకింగ్ రేడియో ప్రకటన

హాంకాంగ్, జనవరి 7: మంచూరియాలో టాపుంగ్‌కాన్ అనే గ్రామంమీద అమెరికన్ విమానాలు దాడిచేసినట్లు పెకింగ్ రేడియో నేడు ప్రకటించింది.

ఈ గ్రామంమీద ఇంతవరకు రెండు పార్లు అమెరికన్ విమానాలు దాడిచేశాయని, మొదటిదాడి డిశంబరు 27 వ తేదీనాడు, రెండోదాడి డిశంబరు 31 నాడు జరిగాయని ఈ రేడియో ప్రకటించింది

వైరా కమ్యూనిస్టుల ఈ ఆరోపణలను గురించి సమితి వ్యాఖ్యాతలు మౌనం వహించి వూరుకుంటున్నారు

కొరియా యుద్ధ విరమణ సంప్రతింపులు

సమితి ప్రతిపాదనకు కమ్యూనిస్టుల తిరస్కృతి

టోకియో, జనవరి 6. కొరియా యుద్ధవిరమణ సమావేశములలో నేడు అభివృద్ధి ఏమీ కన్పించలేదు

పాన్‌మున్‌జాన్‌లో యుద్ధఖైదీల పరిశీలన సంఘం సమావేశమైన సందర్భములో ముందు సమితి ప్రతినిధులు కమ్యూనిస్టు ప్రతినిధులు శ్రద్ధగూడిన మధ్యాహ్నం భోజనానంతరం జరిగిన రెండో సమావేశంలో దాన్ని పూర్తిగా తిరస్కరించారు.

ఈ సమావేశములను స్థంభింపజేసిన రెండో అంశం విమానాశ్రయాల నిర్మాణానికి సంబంధించింది యుద్ధ విరమణ అన్నది కుదరకాలంటే కొత్త విమానాశ్రయాలను కట్టం అని, పాతవాటిని బాగుచేయమని కమ్యూనిస్టులు అంగీకరించాలి అని సమితి ప్రతినిధులు వాదించారు కమ్యూనిస్టులు తాము ఈ సూత్రాన్ని ప్రతిఘటిందడాన్ని విరమించుకొన్నది లేదనీ బహుశా పెట్టుకోవడంతో అక్కడి ఆ సమావేశములు ముందికి వచ్చాయి.

కమ్యూనిస్టు వైఖరి మార్పు

టోకియో, జనవరి 7: ఆరోపణ, ఆరోజు గడుస్తున్న కొద్దీ కొరియాలో యుద్ధ విరమణసూర్చి కమ్యూనిస్టులు గట్టి పట్టుదలతో వున్నారన్న ఆశ అడుగంటి పోతున్నది అని సమితి ప్రతినిధి అడ్మిరల్ జాయ్ నేడు ప్రకటన చేశారు.

కొరియానుంచిఅడ్మిరల్ జాయ్ నేడు ఇక్కడకు తిరిగి వచ్చి, ఈ రోజున యుద్ధ విరమణ సమావేశములో దినల్లో మార్పు ఏమీ కన్పించలేదని చెప్పారు.

ప్రస్తుతం సమావేశములు నూతన విమానాశ్రయ నిర్మాణం విషయమై వచ్చిన తగాదాలవల్ల స్థంభించి పోయినాయి ఈ విషయం సమితి సేవలకు తీవ్రస్మరణ సమస్యవంటిదని ఆయన అన్నారు

ప్రపంచ సమస్యలపై ట్రూమన్-చర్చిల్ చర్చలు

జపాన్, కమ్యూనిస్టుచైనాలపైతీవ్ర వాదోపవాదాలు జరిగే సూచన

వాషింగ్టన్, జనవరి 5: బ్రిటిషు ప్రధాని చర్చిల్, అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ ఈరోజున అధ్యక్షుని కాక్షలో ఆరు గంటలసేపు సంభాషణలు జరిపారు. వారిరువురి ప్రధాన రాజకీయ సైనిక సలహాదారులు కూడ ఆ సంభాషణలలో పాల్గొన్నారు

వచ్చేవారం చర్చిల్, ట్రూమన్‌లు ప్రపంచ సమస్యలన్నిటిపై చర్చ ప్రారంభించడమన్నారు. నేటి సమావేశంలో తత్సంబంధమైన విషయాల ప్రాథమిక పరిశీలన సమాప్తమైనట్లు వైట్‌హౌస్ ప్రచారశాఖ కార్యదర్శి జోసెఫ్ బ్రాడ్ ప్రకటించారు చర్చిల్ ట్రూమన్‌ల సమావేశానంతరం వారిరువురి సలహాదారులు మరి రెండుగంటలకు పైగా సంప్రదింపులు జరిపారు. వచ్చేవారం చర్చించబోయే విషయాలన్నిటిపైనా ఆ ఉభయులు ఈరోజున తమ తమ వైఖరులను స్పష్టపరచు కున్నారని కూడా చెప్పు అన్నారు.

కాకలో భోజనం చేయకానికి ముందు తిరువారి చర్చిల్,ట్రూమన్‌లు రెండు పర్యాయాలు ప్రత్యేక సమావేశాలు జరిపారు.

చర్చిల్, ట్రూమన్‌ల చర్చలకు తయారుచేసే ఎజెండాలో జపాన్, కమ్యూనిస్టు చైనాల సంబంధాలు, ముఖ్యంగా ఆ ఉభయదేశాల వాణిజ్య సంబంధాలు చేర్చాలని అమెరికా ప్రతినిధులు ఆఖరి నిమిషంలో కోరినట్లు యూ.పి.ఐ. విలేఖరి వ్రాస్తూన్నారు. జపాన్ శాంతి సంధిని ఈ నెల అమెరికా సెనేట్ ఆమోదించవలసి ఉన్నది. ఆ సందర్భంలో పై రెండు విషయాలపై తీవ్రమైన వాదోపవాదాలు జరుగవచ్చునని, చిక్కులు కలుగవచ్చునని అమెరికన్ అధికారులు భయపడుతున్నారు.

"న్యూయార్కు టైమ్సు" ఉద్బోధ

ఒండొంతుల వైఖరిని సంపూర్ణంగా అవగతం చేసుకోవడానికై బ్రిటిష్ ప్రధాని చర్చిల్, అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ నిస్సంకోచంగా హృదయపూర్వకమైన చర్చలు కొనసాగించాలని "న్యూయార్కు టైమ్సు" పత్రిక నేడు ఉద్బోధించినది

ఖట్మాండు, జనవరి 6: ప్రభుత్వంలో ఉద్యోగాలు చేస్తున్నవారు రాజకీయ సమావేశాల్లో పాల్గొనడాన్ని, ప్రదర్శనాల్లో పాలొనడాన్ని నిషేధిస్తూ నేపాల్ ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది

కామన్వెల్తు ఆర్థిక ఉద్యోగుల సభ

భారత ప్రతినిధుల ప్రయాణం

లండను, జనవరి 6 జనవరి 8 వ తేదీన ఇక్కడ జరగబోతున్న కామన్వెల్తుదేశాల ఆర్థికోద్యోగుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం మంగళవారం భారత ప్రతినిధులు నేడిక్కడకు వచ్చారు లండనులో ఇండియా హౌస్ కమిషనర్, రిజర్వుబ్యాంకు డిప్యూటీ ఎక్స్‌ఛేంజ్ కంట్రోలరు కూడ ఇందులో కలుస్తారు

8 వ తేదీన కామన్వెల్తు ఉద్యోగులు సమావేశమై వ్యాపార లావాదేవీలకు తేడాలనూ,వ్యాపారవిషయాలనూ తయారుచేసి, 15 వ తేదీన రహస్య సమావేశం జరిపి కామన్వెల్తు ఆర్థిక మంత్రులకు సమర్పిస్తారు.

1950 నుంచి బ్రిటనులోనే కాక, ఇతర కామన్వెల్తుదేశాలలో కూడా వ్యాపారలావాదేవీల పరిష్కారం చాల ప్రతికూలంగా మారినట్లు బ్రిటిష్ ఖజానా ఉద్యోగులు చెపుతున్నారు. ఆర్థికమంత్రుల సమావేశంలో ప్రధానాంశం స్టర్లింగ్ ప్రాంతాన్ని వ్యాపార లావాదేవీలతో ఇతర ప్రాంతాలతో ముఖ్యంగా డాలర్ ప్రాంతంలో సమ ఉజ్జీగా చేయటం ఎట్లాగూ అన్నది. 1950 సెప్టెంబరు నెలలో డాలర్ ప్రాంతంలో ఇండియా వ్యాపారం సరిగానే ఉన్నది కాని ఆ తరువాత కొంచం ప్రతికూలంగా తయారయినది. అయితే ఇండియా డాలర్ దిగుమతులు కేవలం కనీసావసరాలకే అంటే ఆహారం, పత్తి మొదలైనవాటికి ఉపయోగించబడుతున్నవి.

అమెరికా అధ్యక్ష పదవి

రిపబ్లికన్ పార్టీఅభ్యర్థి ఎన్నికకు జనరల్ ఐసెన్‌హోవర్ పేరు ప్రతిపాదన

వాషింగ్టన్, జనవరి 6: అమెరికా అధ్యక్షుపదవికి పోటీచేసే రిపబ్లికన్ పార్టీ ఎన్నిక న్యూహేవెన్ కైరోలో జరుగనున్నది ఆ ఎన్నికలలో జనరల్ ఐసెన్‌హోవర్ పేరు ప్రతిపాదించనున్నట్లు "అధ్యక్షుపదవికి జనరల్ ఐసెన్‌హోవర్ ను ఎన్నుకోవాలని రిపబ్లికన్ పార్టీ ఉద్యమానికి జాతీయ నాయకుడుగా వ్యవహరిస్తున్న సెనేటర్ హెన్రీ కాబట్ లాడ్జి నేడిక్కడ ప్రకటించారు

పత్రికా విలేఖరులతో గొప్పగా మాట్లాడుతూ "తాను రిపబ్లికన్ జనరల్ ఐసెన్‌హోవర్ హామీ ఇచ్చి"నట్లు సెనేటర్ కాబట్ లాడ్జి చెప్పారు ఆహామీ ఆధారంగా జనరల్ ఐక్ పేరు ప్రతిపాదించబడుతున్నదనికూడా ఆయన అన్నారు.

అమెరికాలో హంగరీ కాన్సులేట్‌ల మూసివేత

బుడాపెస్టు, జనవరి 6: అమెరికాలోని హంగరీ కాన్సులేట్ కార్యాలయాలను మూసివేయించటం ద్వారా అమెరికా ప్రభుత్వం తాను హంగరీ ప్రభుత్వంలో చేసుకున్న రాజనయాలను ఉల్లంఘిస్తున్నదని హంగరీ ప్రభుత్వం నిన్న రాత్రి అమెరికా ప్రభుత్వానికి ఆక్షేపణ తెలియజేసింది

హంగరీలో మీదుగా ఎగిరిన అమెరికన్ విమానాలను విడుదలని హంగరీ నిర్బంధించినందులకు అమెరికా ప్రభుత్వం ఈ కార్యాలయాలను మూసివేయించింది. ఆ విమానాలు ఇటీవల విడుదల అయినవి.

అంతర్జాతీయ తీవ్రతను తొలగించడానికి మార్గాన్వేషణ

తగిన సమయంలో, భద్రతామండలి సమావేశం కావాలని బ్రిటన్ అమెరికాల సూచన

పారిస్, జనవరి 6 అంతర్జాతీయ తీవ్రత తొలగించే మార్గాలు అన్వేషించే నిమిత్తమై తగిన సమయం వచ్చినప్పుడు ఉన్నత స్థాయిలో భద్రతామండలి ప్రత్యేక సమావేశం జరపాలంటూ అమెరికా, బ్రిటన్‌లు ప్రతిపాదిందనున్నవి ఈ సందర్భంలో ఈ ఉభయ దేశాలు జరిపిన సంప్రదింపులు ఈ రోజున ముగిసినవి

భద్రతామండలి ప్రత్యేక సమావేశం జరపాలనే ప్రతిపాదన మరి కొద్దిరోజులు బలపరుస్తూన్నవి సమష్టి తర్యలసంఘ నిబంధనపై సమితి రాజకీయసంఘంలో ప్రస్తుతం చర్

యూరప్‌రక్షణ వ్యవస్థలో పశ్చిమ జర్మనీ చేరిక

బాన్‌స్టర్, జనవరి 6: తూర్పు జర్మనీ ప్రతిఘటిస్తున్నప్పటికీ యూరప్ రక్షణ వ్యవస్థలో పశ్చిమ జర్మనీ చేరటానికి పశ్చిమ జర్మనీ నిశ్చయించుకున్నది ఈ వ్యవస్థలో జర్మనీ చేరుతుందా లేదా అనే ప్రశ్న ఇకలేదు ఇంక తేలవలసినదల్లా, అందులో యెంతవరకూ జాగ్రత్తపడబోతున్నది" అనే అని జర్మనీలో అమెరికా హైకమిషనర్‌గా వున్న జాన్ మెక్‌కాయ్ నిన్న రాత్రి టెలివిజన్ కార్యక్రమంలో ఉద్ఘాటించారు.

పెండరు నోటీసు

జగ్గయ్యపేట పంచాయతీ ఆఫీసు
కృష్ణా జిల్లా.

జగ్గయ్యపేట పంచాయతీలిమిట్టులో యున్న కల్వర్టు రిపేరీ చేయుటకు పెండర్లు పిలుస్తున్నది కనుక పెండర్లు 17-1-52 తేది సాయంత్రము 4 గంటలవరకు యీ కిందన పంతకము చేసిన వారిచే స్వీకరించబడును పదరు పనులయొక్క మొత్తము ఎస్టిమేట్ల విలువ రు 8590/- పెండరు కండిషనులు వగైరా ఆఫీసు పని దినములలో ఆఫీసుసమయములో పొందవచ్చును

(సం) సరసింహారావు,
31-12-51. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

ఏలూరు మునిసిపాలిటి పెండరు నోటీసు

ఘమూరు రు. 10,240/-లు

ఖరీదు చేయు రోడ్డు, బిల్డింగు పనులు వగైరాలకు సీలు చేసిన పెండర్లు 17-1-52 సా గం. 5 వరకు ఏలూరు మునిసిపాలిటి కమీషనరుగారిచే నిర్ణీత మైన ఫారములలో తీసుకోబడును. పెండర్ల ధరలు రు 1/- వంతున చెల్లించి పెండరు ఫారములు పొందవచ్చును. మిగిలిన వివరములు దరఖాస్తు మీద మునిసిపల్ యింజనీరు నుండి తెలిసికోవచ్చును.

(సం.) కే. వెంకటేశ్వరరావు,
మున్సిపల్ ఇంజనీర్ &
కమీషనర్ డెలిగేట్,
ఏలూరు మున్సిపల్ ఆఫీసు, 8-1-52

ఏలూరు మునిసిపాలిటి పెండరు నోటీసు

డ్రైనునిసిపల్ వాటర్‌వర్క్సు

వద్ద 4" డయామీటరు గల ఒక వర్టికల్ టూబ్‌వెల్ స్ట్రీనాయిలరు, నిమిషమునకు 2,600 గాలనులు పంపు చేయగల ఒక స్ట్రీంపంపు సెట్ 5 హెచ్‌పి ఫ్యూగల్ - డైరెక్టు కపుల్డ్ / కాగా పనిచేయుచున్నవి అమ్మకమునకు దొరకును. వివరాలుమీద వివరములు తెలిసికోవచ్చును. 2-2-52 సా. 4 గం ల వరకు అభ్యర్థి కోరబడుచున్నవి.

(సం) కే. వెంకటేశ్వరరావు,
మునిసిపల్ ఇంజనీర్ &
కమీషనర్ డెలిగేట్,
ఏలూరు మున్సిపల్ ఆఫీసు, 8-1-52

దక్షిణ రైల్వే.

"కాజీపల్లి-విజయవాడ డిస్ట్రిక్టులో ట్రాలీపిన్ కొరకు యము ల ఇంప్రూమెంట్లకు" పెండర్లు

పై పనికి సీలువేసిన పెండర్లు మద్రాసు 13, కాయపురం, సదరన్ రైల్వే, రీజియల్ యింజనీరు గారి ఆఫీసులో 21 జనవరి 52 సోమవారము పగలు 12 గం ల వరకు డెలివరీచేయులాగున కోరబడుచున్నవి.

పెండర్లు నిర్ణీత ఫారములో పంపవలెను. మద్రాసు 8, సెంట్రల్ రీజియన్, రీజియనల్ అకౌంట్సు ఆఫీసరుకు ఒక్కొక్క పెండరు ఫారము ఖరీదుక్రింద పదిరూపాయలు చెల్లించి పదరు రశీదును చూపించి, రీజియనల్ యింజనీరు నుండి ఫారములు పొందవచ్చును పెండరు ఫారము ఖరీదు యేపరిస్థితులలోను వాపసుచేయబడదు

పెండరు ఫారములు 19 జనవరి 1952 శనివారం పగలు 12 గం ల వరకు యివ్వబడును.

పెండరుదారులు ఒరిజినలులో ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెటు తమ పెండర్లతో జతపరిచి పంపవలెను

మద్రాసు 8, సెంట్రల్ రీజియన్, రీజియనల్ అకౌంట్సు ఆఫీసరుకు ముందుగా 19 జనవరి 1952 శనివారము పగలు 12 గం. మించకుండ, రు 1,100/-లు ధరావతు సొమ్ము చెల్లించవలెను

పని విలువ మహారు రు. 51,700/- తక్కువ పెండరును గాని మరియే పెండరుగాని అంగీకరింపవలసిన బాధ్యతి రీజియనల్ ఇంజనీరుకులేదు

మదనకామేశ్వరలేహ్యం

ఇది మేహములు, విక్కాకు, పిప్పుడు పిప్పళ్లనష్టము, అతిమూత్రము, మొదలగు బాధలు అంచించి, మంచి బలమును వీర్యవృద్ధిత్వమును కలిగించుటలో అద్భుతమైనది 3 డబ్బీలు డబ్బీకు 20 తులముల డబ్బీ రు. 2 పోస్టేజి ప్రత్యేకము

పి సి ఏ అండ్ కంపెనీ,
ఆయుర్వేద వనమూలం కెరిదేపి
(నెల్లూరుజిల్లా)

గంటల పంచాంగం

ఖర సం॥ పుష్య శు॥ ద్వాదశి
1952 సం॥ జనవరి 8 మంగళవారం
మం॥ ద్వాదశి రా 8-8కృ 10-29వర్జ్యం
రా 4-8 ల 5-54 సు
శు॥ త్రయోదశి జనవరి 9 బుధవారం
బు॥ త్రయో॥ తె 5-28 రోహి 12-5 వర్జ్యం సా 7-14 ల 9-1 సు

ఆంధ్రపత్రిక

ఒకరోజుకు ముందరిండిక వరకు
యుద్ధమును తన మనంజుపై కగిన ఈ
కొరుంబ నవిపేరుమీదికి పరాయణము
పరమధర్మపత్రకము కెలవ (మనోహరకము)

ఖర సం॥ పుష్య శు॥ ద్వాదశి
మంగళవారం

దక్షిణాఫ్రికా భారతీయ సమస్య

ఐక్యరాజ్యసమితి ఇప్పటికి ఆరు సంవత్సరాలుగా దక్షిణ ఆఫ్రికా భారతీయ సమస్యా పరిష్కారానికి అనేక ప్రయత్నాలు చేస్తూవుంది భారత ప్రభుత్వం మొట్ట మొదట ఈ సమస్యను సమితికి నివేదించినప్పుడు అప్పటి దక్షిణ ఆఫ్రికా ప్రధాన మంత్రి ఫీల్డ్ మార్షల్ స్మట్స్ తన ప్రభుత్వ వైఖరిని సమర్థించారు ఇది కేవలం దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి మాత్రమే సంబంధించిందనీ, ఇందులో జోక్యం కల్పించుకోడానికి సమితికి అధికారం లేదని ఆయన వాదించారు

ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం స్మట్స్ వాదనను తిరస్కరించింది దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న జాతి విచక్షణ విధానం సమితి ప్రణాళికాంశాలకు విరుద్ధమని ప్రకటించింది ఈ విచక్షణనురద్దుచేసి భారతీయుల సమస్యను పరిష్కరించడానికి కేప్‌టవున్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసింది అయినా స్మట్సు ప్రభుత్వం ఎట్టిచర్యా తీసుకోలేదు

భారతప్రభుత్వం తిరిగి సమితికి పరిస్థితులను నివేదించింది దక్షిణాఫ్రికా, పాకిస్తాన్, భారతదేశాల ప్రతినిధులు జాయింటుగా సంప్రతింపులు జరుపుకొని అందరికి తృప్తికరంగావుండే పరిష్కారాన్ని సాధించుకోవలసిందని సమితి తీర్మానించింది ఇండియా ఆ తీర్మానాన్ని పురస్కరించుకొని అట్టి కాండ్‌టేబుల్ సంప్రతింపులు జరపడంగురించి దక్షిణాఫ్రికా ప్రభుత్వంతో జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ నిష్ఫలమైనవి స్మట్స్ ప్రభుత్వ విధానంలో ఎట్టి మార్పు రాలేదు ప్రభుత్వమే మారిపోయింది.

క్రొత్తగా ఏర్పడిన మలాన్ ప్రభుత్వం, స్మట్స్ వైఖరిని మార్చడానికి సమితి చేసిన ప్రయత్నాలన్నీ విఫలం కావడంతో, జాతి విచక్షణ విధానాన్ని తీవ్రతరం చేసింది. జాతి వర్ణములనుబట్టి దక్షిణాఫ్రికా వారికి ప్రత్యేకావాసములను ఏర్పాటుచేయనుద్యమించింది భారత ప్రభుత్వం తిరిగి సమితికి ఫిర్యాదు చేసింది ప్రస్తుతం పారిస్‌లో జరుగుతున్న రాజకీయ సంఘ సమావేశాలు ఈ సమస్యను కూలంకషంగా పరిశీలించి ఈ సమస్యా పరిష్కారానికి ఒక సామరస్య సంఘం ఏర్పడాలని తీర్మానించింది ఈ సంఘ స్థాపన మలాన్ ప్రభుత్వంతోడ్పడకపోతే రెండు మాసాలు దాటి సమితి కార్యదర్శి ఒక మధ్యవర్తిని నియమించాలని ఈ తీర్మానం సూచించింది అంతి వరకూ జాతీయావాసాల శాసనాన్ని అమలు చేయరాదని కూడా ఈ తీర్మానం దక్షిణాఫ్రికాను ఆదేశించింది

భారత ప్రభుత్వం సంప్రతింపుల ద్వారా ఈ సమస్యను తృప్తికరంగా పరిష్కరించడానికి ఎప్పుడూ సిద్ధంగానే వుంది దక్షిణాఫ్రికా ప్రభుత్వమే కలసి రావడంలేదు వెనుకటి మాదిరే ఇప్పుడూ మలాన్ ప్రభుత్వం రాజకీయసంఘటితీర్మానాన్ని తిరస్కరిస్తే, సమితి కార్యాచరణకు దిగకపోతే నైరుతి ఆఫ్రికా విషయంలో మలాన్ ప్రభుత్వం సమితిని పూర్తిగా నిర్లక్ష్యం చేయవచ్చు సమితి ప్రతిష్ఠకే భంగం వాటిల్ల గలదు

ముఖ్యమంత్రితో తెనుగు మంత్రుల సంప్రదింపులు

కుదిరాకు, జనవరి 7: మద్రాసు ముఖ్యమంత్రి పూసపాటి కుమార స్వామి రాజాగారు ఇవాళ ఉదయం రాజమహేంద్రవరం నుంచి తిరిగివచ్చారు తిరిగివచ్చిన తర్వాత ముఖ్యమంత్రి ఆర్థికమంత్రి కొజవాడ గోపాలరెడ్డి, రెవిన్యూ మంత్రి పోలాబాబ్రి సీతారామరెడ్డి ఆరోగ్యమంత్రి కళా వెంకట్రావుగారలతో ఎన్నికల పరిస్థితులను గూర్చి చర్చించారు

కొత్త మంత్రివర్గం వచ్చేవరకూ పీడిపోయిన మంత్రి రాజీనామా ఇవ్వవలెనా, లేదా అన్నదానిపై చర్చ జరిగినదనీ కాబ్యాంగం ప్రకారం కొత్త మంత్రివర్గం వచ్చేవరకు పాత మంత్రులుఉండవచ్చునని అభిప్రాయం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయమై ఇంకా ఖరారు నిర్ణయం జరిగినట్లు కనిపించదు

ముఖ్య మంత్రిని రెవిన్యూ మంత్రిని మీ విజయావకాశములు ఎట్లున్నవని ఆంధ్రపత్రిక ప్రతినిధి అడిగగా "పరిస్థితి బోట్ల లెక్క అయిపోయాక తెలుస్తుంది' అని చిరునవ్వుతో సమాధానం చెప్పారు.

ముఖ్య మంత్రి ఓట్లు 10 న తేదీన లెక్క పెడతారు. ముఖ్య మంత్రి శ్రీ బెల్లిపుత్రూరునుంచి అసెంబ్లీ నియోజక వర్గానికి పోటీ చేస్తున్నారు. వారి బావమరిది వారితో పోటీచేస్తున్నారు. అఖరు రోజున కమ్యూనిస్టు సోషలిస్టు అభ్యర్థులు పోటీనుంచి విరమించుకొని వారి బావమరిదికి ఓట్లు వెయ్యటానికి పనిచేశారని తెలుస్తోంది. నీలాలు రెడ్డిగారు 5 న తేదీన ఎన్నిక జరిగిన తర్వాత ఇవాళే మద్రాసు వచ్చారు.

మద్రాసుకు ప్రకాశంగారి ఆగమనం

మద్రాసు, జనవరి 7: టంగుటూరి ప్రకాశం పంతులుగారు ఇవాళ కొచ్చిపాడునుంచి మద్రాసు వచ్చారు. ముక్కొటి ఏకాదశి నేలుగోపాల స్వామి రథోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్తలు దేవాలయపు కార్యాదర్శులన్నీ పంతులుగారికి జరిపి, పూలమాలలు, ప్రసాదము ఇచ్చారు పంతులుగారు వేణుగోపాలస్వామికి పూజ, హారతులు జరిగినాక తిరు యింటికి వెళ్ళిపోయారు.

ఎన్నిక ఫలితాలనుగూర్చి ఏమన్నా చెబుతారా అని ఆంధ్రపత్రిక ప్రతినిధి అడిగగా "ఫలితాలు ఒక్కటొక్కటే ఇంకా వస్తున్నాయి ఇంకా ఇప్పుడే ఏమీ చెప్పదలచుకోలేదు" అన్నారు

తెన్నేటి విశ్వనాథంగారి అభిప్రాయం

విశాఖపట్నం, జనవరి 6: ఎన్నికలలో ఓడిపోయిన మంత్రులు వెంటనే రాజీనామా యివ్వాలని అలా చేయక పోవడం రాజ్యాంగ ధర్మసూత్రాలకు విరుద్ధమని తెన్నేటి విశ్వనాథంగారు ప్రకటిస్తున్నారు

"రాజ్యాంగమును, ప్రజల హక్కులను కాపాడు చేత విధ్యుక్తధర్మంగాగల గవర్నరు ఎన్నికలలో మంత్రులు ఓడిపోగానే, తమ మంత్రిపదవులకు రాజీనామా యివ్వవలసిందిగా ఆదేశించాలి.

ముఖ్యమంత్రిగాని, తదితర మంత్రులుగాని, రాజీనామాయిచ్చిన మంత్రుల బాధ్యతలను నిర్వర్తిస్తు ఉండవచ్చు. ఓడిపోయినప్పటికీ, కొత్తప్రభుత్వం యేర్పాటయ్యేవరకూ అధికారపదవులలో ఉండవచ్చునని మంత్రులు అనుకోవీలులేదు. అలాచేయడం రాజ్యాంగ ధర్మసూత్రాలకు విరుద్ధం భారత ప్రభుత్వానికి ప్రధాని, భారత కాంగ్రెసు సంస్థకు అధ్యక్షులు అయిన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రజాస్వామ్య ధర్మసూత్రాలను పాటిస్తున్నట్లయితే, ఓడిపోయిన తన సమాచర మంత్రులకు రాజీనామా యివ్వవలసిందిగా సలహాయివ్వాలి" అని విశ్వనాథంగారు తమ ప్రకటనలో తెలుపుతున్నారు. (స్వ. వి.)

కుదిరాకు, జనవరి 6: బాలభటులు ఎన్నికలలో పాల్గొనకూడదని బాలభట కేంద్ర కార్యాలయంవారు ఉత్తర్వు జారీచేశారు.

కడపటి వివరాలు నియోజక వర్గంనుంచి సంస్థాన శాసనసభకు ఎన్నికైన కాంగ్రెసు అభ్యర్థి, 'ప్రజావాణి' సంపాదకులు, సుప్రసిద్ధ హైదరాబాదు ఆంధ్ర మహాపురుషులు అయిన శ్రీ సురవరపు ప్రతాపరెడ్డిగారు

ఉద్గిర్‌లో కాంగ్రెసుకు ఘన విజయం

హైదరాబాదులో మరికొన్ని ఫలితాలు

హైదరాబాద్, జనవరి 7: నిన్న సాయంత్రం, నేడుదయం ఫలితాలు ప్రకటింపబడిన అరు అసెంబ్లీ స్థానాలలో కాంగ్రెసుకు రెండు, పీపుల్సు డెమొక్రాటిక్ ఫ్రంటుకు 4 వచ్చినవి ఇప్పటికి కాంగ్రెసుకు మొత్తం 42 స్థానాల్లో 80 మాత్రం వచ్చినవి

నాందేడులో కాంగ్రెసు విజయం

నాందేడులో కాంగ్రెసు అభ్యర్థి భగవాన్‌రావు గంటేగారు ఎన్నికైనారు ఇక్కడి మొత్తం వోట్లు 57,494 పోలైనవోట్లు 17,718

భగవాన్‌రావు (కాం)	9,663
విఠల్ రావు (ఫ్రంట్)	5,618
వంకటరావు (స్వ)	1,163
మహమ్మద్ అలీయతాలీఖాన్ (సో)	705
గోవిందరావు (స్వ)	574

చివరి ముగ్గురూ ధరావతులు కోలుపోయారు.

రామన్నపేటలో ఫ్రంట్ గెలుపు

రామన్నపేట నియోజక వర్గంలో పి డి ఫ్రంట్ అభ్యర్థి శ్రీ రామచంద్రారెడ్డిగారు ఎన్నికైనారు.

ఇక్కడివోట్లు మొత్తం 51,185 పోలైనవోట్లు 31,820

శ్రీ రామచంద్రారెడ్డి (ఫ్రంట్)	21,022
యం. శేషగిరిరావు (కాం)	5,575
చుండిజగన్నాథం (సో)	4,228
టి. జనార్దనరెడ్డి (స్వ)	995

పోషలిస్టు, స్వతంత్ర అభ్యర్థులిద్దరూ ధరావతులు కోలుపోయారు

మహబూబాబాదులో కాంగ్రెసు ఓటమి

మహబూబాబాదు జంట నియోజక వర్గంలో జనరల్ స్థానానికి ఫ్రంట్ అభ్యర్థి శ్రీనివాసరావుగారూ, రిజర్వు స్థానానికి ఫెడరేషన్ అభ్యర్థి, చందారావుగారూ శాసన సభకు ఎన్నికైనారు

ఇక్కడి వోట్ల మొత్తం 104000 పోలైనవోట్లు 69,890

జనరల్:- శ్రీనివాసరావు(ఫ్రంట్) 81,886 అప్పి వెంకటరాజయ్య (స్వ) 11,705 బళా త్తము (కాం) 10,655

రిజర్వు:- చందరావు (ఫెడ) 15,088 రామస్వామి (స్వ) 11,158 మల్లికార్జున (కాం) 8,808

చిన్నకొండూరులో ఫ్రంట్

చిన్నకొండూరులో ఫ్రంట్ అభ్యర్థి వంకటరామారావు గెలిచారు.

ఇక్కడి వోట్లమొత్తం 48,789. పోలైనవోట్లు 27,683

వెంకట్రామారావు (ఫ్రంట్)	15,498,
వి. వి. నరసింహారావు (కాం)	4,661,
పి హనుమంతరావు (స్వ)	3,738,
వీరభద్రరావు (స్వ)	2,145,
టి. నరసయ్య (స్వ)	1,668,

చివరి ముగ్గురూ ధరావత్తులు కోలుపోయారు.

కొల్లాపూరులో ఫ్రంట్ గెలుపు

కొల్లాపూరులో ఫ్రంట్ అభ్యర్థి అనంతరామచంద్రారెడ్డిగారు గెలిచారు. ఇక్కడి వోట్ల మొత్తం 58,496 పోలైన వోట్లు 22,528

అనంతరామచంద్రారెడ్డి (ఫ్రంట్)	8,940
కాంతాబాయి (కాం)	7,347
ముత్యాల్ రెడ్డి (స్వ)	2,585
రంగదాసు (స్వ)	1,858
వకీల్ నారాయణ రెడ్డి (స్వ)	1,798.

స్వతంత్రులు ముగ్గురికి ధరావత్తులు పోయాయి.

హైదరాబాదులో మరి 15 నియోజక వర్గాల్లోపోలింగు

హైదరాబాదు, జనవరి 7 హైదరాబాదు సంస్థానంలో ఇవాళ మరి 15 శాసనసభ నియోజకవర్గాలకు, మరి 14 ప్రజాసభ నియోజక వర్గాలకు పోలింగు జరిగింది ఈ 15 శాసనసభ నియోజకవర్గాల్లోనూ 20మందిసభ్యులు ఎన్నుకోబడవలసి వున్నారు

నేటి పోలింగుతో శాసనసభ నియోజకవర్గాలలో 118 కూ, ప్రజాసభ నియోజకవర్గాలలో 5 కూ పోలింగు పూర్తిఅయిపోయింది.

పాత నగరంలో పోలింగు చాలా చురుకుగా సాగింది అక్కడి హైదరాబాదు విద్యా, రెవిన్యూ మంత్రి బూర్గుల రామకృష్ణరావుగారు ఎన్నికకు నిలిచారు అయనకు ఒక పోషలిస్టు, ఒక స్వతంత్రుడు పోటీ పడినారు.

ఎన్నికల స్థానాల్లో పోలీస్ బందోబస్తు

ఆర్భాటానికి స్త్రీ వోటర్ల బెదురు

ఘాట్కోపర్ (బొంబాయి), జనవరి 6 పోలింగ్ జరిగేచోట్ల అవాంతరాలు జరక్కుండా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న పోలీసుబందోబస్తువల్ల కొంత చిక్కు కూడా వస్తున్నట్లు కనిపిస్తున్నది 8 వ తేదీన ఇక్కడ జరిగిన పోలింగ్ సందర్భంలో వోటు చేయటానికి వచ్చిన 80 మంది ఆదివాసి స్త్రీలు పాయుధపోలీసు ఆర్భాటాన్ని చూసి బెదిరిపోయి, వోట్లు చేయకుండానే కాలికి బుద్ధి చెప్పారు

సూరత్ జిల్లాలో ఎన్నికల కొట్లాట

సూరత్, జనవరి 6 నిన్న రాత్రి కాంగ్రెస్ వాదులకూ, సోషలిస్టులకూ ఇక్కడ జరిగిన కొట్లాటలో, సూరత్ జిల్లా హోంగార్డు దళనాయకునిలో సహా మొత్తం అయిదుగురు గాయపడ్డారు

సోషలిస్టులు నిన్నరాత్రి కాగడాలతో ఒక వూరేగింపును జరుపుతూ కాంగ్రెస్ అభిమానం ఉన్న వీగం పూరు, ధూలాపిడీచాక్లా ప్రాంతాలలోనుంచి వెడుతున్నప్పుడు కొందరు దానిని అటకాయించినట్లూ, అప్పుడీ కొట్లాట జరిగినట్లూ తెలుస్తున్నది

బొంబాయి ఎన్నికలు

అంబేద్కర్, డాంగేల ప్రకటన

బొంబాయి, జనవరి 6: బొంబాయిలోఉన్న వామపక్షాలన్నీ కలిసి బొంబాయి నగరం, పరిసరాల్లో తిరిగి పోలింగ్ జరిపించటానికి ప్రయత్నించాలని కమ్యూనిస్టు జాయకుడు డాంగే నేడిక్కడ 80 వేలమంది కార్మికులు పాల్గొన్న సభలో ఉపన్యసిస్తూ హెచ్చరించారు.

పోలింగులో జరిగిన అక్రమాలను విచారించి తిరిగి పోలింగ్ జరపవలసిందిగా ఎన్నికల కమిషనరుని కోరటంలో పోషలిస్టులు, షెడ్యూల్డ్ కాస్టు ఫెడరేషన్‌లు వామపక్షాలతో కలవాలని ఆయన సూచించారు పోషలిస్టులు మిగిలిన వామపక్షాలతో కలవక కాంగ్రెసు విజయానికి తోడ్పడ్డారనీ వామపక్షాల మొత్తం వోట్లు కాంగ్రెసుకు వచ్చిన వాటికన్నా ఎక్కువగా ఉన్నవనీ ఆయన అన్నారు.

షెడ్యూల్డుకాస్టు ఫెడరేషన్ జాయకుడు డా॥ అంబేద్కర్ నిన్న ఒక ప్రకటనచేస్తూ పోలింగ్ పోషలిస్టులకూ, షెడ్యూల్డుకాస్టు ఫెడరేషన్‌కూ అనుకూలంగా జరిగిందనీ, అపందర్భంలో కాంగ్రెసు అంత విజయాన్ని సంపాదించ కలిగిందో ఎలక్షన్ కమిషనర్ విచారించటం అవసరమనీ అన్నారు.

మధ్యప్రదేశ్‌లో మరొక కాంగ్రెసు విజయం

నాగపూర్, జనవరి 7 నేడు మధ్యప్రదేశ్ శాసనసభకు మరొక కాంగ్రెసు అభ్యర్థి ఎన్నిక అయినారు

నేటి పోలింగులో ఎన్నికకు నిలిచిన ప్రముఖ వ్యక్తుల్లో మరొకరు సంస్థాన కాంగ్రెసు కార్యదర్శుల్లో ఒకరైన జనార్దనరావు దేశాయిగారు.

నేడు ఎన్నుకోబడవలసిన 20 స్థానాలకు 67 మంది పోటీ చేస్తున్నారు అందులో కాంగ్రెసు 18, పోషలిస్టు పార్టీ 12, ఫ్రంట్ 8, ప్రజాంట్స్ అండ్ వర్కర్సుపార్టీ, ఫెడరేషన్ 8, హిందూమహాసభ, రామరాజ్య పరిషత్, నిమ్నజాతుల సంఘాలకు చెరి 1, స్వతంత్రులు 20

యల్లందు జంట నియోజకవర్గంలో కాంగ్రెసుకు ప్రాతినిధ్య మేలేదు. ఈ రెండు స్థానాలకూ కాంగ్రెసువారు పెట్టుకొన్న నామినేషన్లు తిరస్కరించారు

నల్లగొండజిల్లా ఎన్నికల్లో తీవ్ర సంఘర్షణ

నల్లగొండ తాలూకాకు చెందిన బిటి పాముల గ్రామంలో గతరాత్రి కాంగ్రెసువారికి, డెమొక్రాటిక్ ఫ్రంట్ వారికి తీవ్ర సంఘర్షణ జరిగి కొండా శ్రీరాములు అనే వ్యక్తికి తీవ్రమైన దెబ్బలు తగిలాయి ఈదెబ్బలాట అసలు ఉభయ పక్షాలలోను మొదట కొద్ది మాటలతో ఉత్పన్నమై చివరకు చాలా తీవ్రంగా పరిణమించిందట. కొండా శ్రీరాములుగారు, కాంగ్రెసు కార్యకర్తగా పనిచేయుచున్నారు. ఇతనిని సూర్యాపేట ఆస్పత్రికి చికిత్సార్థమై చేర్చారు

ముక్తల్-నియోజకవర్గంలో ఓటర్ల కళ్లకు గంతలు!

గద్వాల, జనవరి 6: ముక్తల్-ఆత్మకూరు నియోజకవర్గంలో హైదరాబాద్ సంస్థాన శాసనసభకు స్వతంత్రంగా పోటీ చేయుచున్న శ్రీ ప్రతాపరెడ్డిగారు(ఆత్మకూరు) ప్రచార పద్ధతులలో ఒక వినూత్న పద్ధతి అవలంబించారు.. ఈ ప్రాంత ప్రజలకు ఇదేమిటో పరిగా అర్థం కాక అయోమయ వస్థలో పడినారు రెడ్డిగారి చిహ్నం ఒంటె. రాట్నంగల త్రివర్ణ పతాకలను పోలూరు కార్డులకు తగిలించి, గాంధీ పెద్దాయన చిత్రపటాలతో మోటార్లను అలంకరించుకొని జాతీయ గీతములు పాడుకుంటూ తామే నిజమైన కాంగ్రెసు. తమపక్షపు 'ఒంటె', ఆసీ, కాడియెద్దులు గుర్తుతో కొందరు తామే కాంగ్రెసు వాళ్లమని ప్రచారం చేస్తూ ప్రజలను మోసగించుచున్నారని ప్రచారం చేస్తున్నారు.

ఎన్నికల రోజువారీ ఫలితాలు

పార్లమెంటు	కాంగ్రెస్	సోషలిస్టు	ప్రజాపార్టీ	జనసంఘం	యునైటెడ్ ఫ్రంటు	కమ్యూనిస్టు	షెడ్యూల్డ్ కాస్టు ఫెడరేషన్	కృషికర్లు	షెడ్యూల్డ్ కాస్టు ఫెడరేషన్	స్వతంత్రులు	ఇతర పార్టీలు	మొత్తం
ప్రజాప్రతినిధులసభ	18	...	2	...	1	—	...	...	...	3	...	24
రాష్ట్ర అసెంబ్లీలు												
మద్రాసు	375	16		4	...	...	6	...	3	...	1	1	31
హైద్రాబాద్	175	30	4	...	...	...	—	18	.	2	5	4	63
మైసూరు	99	3	...	...	...	...	—	...	...	...	...	...	3
ఒరిస్సా	140	11	2	...	...	...	—	...	...	..	4	4	21
మధ్యప్రదేశ్	232	48	1	2	...	...	—	...	..	..	10	1	62
ఉత్తరప్రదేశ్	430	...	...	...	...	...	—	.	...	...	...	...	...
వింధ్యప్రదేశ్	60	..	...	...	...	...	—	...	...	...	...	1	1
హిమాచల్	36	24	...	3	.	...	—	...	...	1	8	...	36
బొంబాయి	315	26	2	...	...	...	—	..	..	1	...	1	30
బీహారు	330	1	...	...	...	...	—	...	...	...	...	...	1
అస్సాం	108	2	...	...	...	...	—	..	...	...	1	1	4
పశ్చిమ బెంగాల్	238	1	...	...	...	..	—	...	...	...	...	...	1
కూర్గు	24	...	...	...	...	...	—	...	...	...	...	...	..
ఢిల్లీ	48	1	...	...	1	...	—	...	...	..	..	...	2
మధ్యభారత్	99	1	...	...	...	...	—	...	..	...	...	...	1
పెప్సూ	60	...	...	1	...	...	—	...	...	...	..	...	1
పంజాబ్	126	1	...	...	...	...	—	...	...	...	...	...	1
రాజస్థాన్	160	7	...	...	...	...	—	...	...	...	...	...	7
సౌరాష్ట్ర	60	3	2	...	...	...	—	...	...	...	...	...	5
తిరువాన్కూర్-కొచిన్	108	40	8	...	...	20	—	...	...	...	7	2	77
భోపాల్	30	1	...	...	...	...	—	...	..	...	...	...	1
మొత్తం	234	19	12	1	21	6	18	3	4	39	15	3	72

ఆంధ్రజిల్లాలలో ఎన్నికలరోజువారీఫలితాలు

జిల్లా	కాంగ్రెస్ [కాం]	సోషలిస్టు [సో]	ప్రజాపార్టీ [ప్ర]	కమ్యూనిస్టు పార్టీ [క]	సోషలిస్టు పార్టీ [సో]	షెడ్యూల్డ్ కాస్టు ఫెడరేషన్ [ష]	ఇతర పార్టీలు [ఇ]	స్వతంత్రులు [స్వ]	మొత్తం(పార్లమెంటు)
పార్లమెంటు: 30	...	—	—	..	—	—	—	1	1
రాష్ట్ర అసెంబ్లీ:	...	—	—	..	—	—	—	—	—
1 శ్రీకాకుళం 15	...	—	—	...	—	—	—	—	—
2 విశాఖపట్టణం 14	..	—	1	...	—	—	—	—	1
3 తూ.గోదావరి 16	2	—	1	1	—	—	—	—	4
4 ప గోదావరి 12	...	—	—	..	—	—	—	—	—
5 కృష్ణా 12	...	—	—	...	—	—	—	—	—
6 గుంటూరు 18	...	—	—	...	—	—	—	—	—
7 నెల్లూరు 13	...	1	—	2	—	—	—	—	3
8 చిత్తూరు 12	...	—	1	...	—	—	—	—	1
9 కడప 8	...	—	—	...	—	—	—	—	—
10 కర్నూలు 8	...	—	—	...	—	—	—	—	—
11 బళ్లారి 8	3	—	—	...	—	—	—	—	3
12 అనంతపురం 9	...	—	—	...	—	—	—	—	—
13 మద్రాసు 8	...	—	—	...	—	—	—	—	—
మొత్తం సీట్లు. (అసెంబ్లీ) 153	5	1	3	3					12

8 వ తేదీ ఎన్నికల పోటీ స్వరూపం

మద్రాసు, జనవరి 6: మద్రాసు రాష్ట్రం రేపు 8 వ తేదీన 10 పార్లమెంటు నియోజక వర్గాలలోనూ 47 శాసనసభ నియోజక వర్గాలలోనూ, పోలింగు ప్రారంభమౌతుంది. పోలింగు జరిగే భూభాగం విస్తీర్ణం 30 వేల చదరపుమైళ్లు మొత్తం ఓటర్ల సంఖ్య 85 లక్షలు పోలింగు జరిగే ఆంధ్ర జిల్లాలు విశాఖపట్టణం, గుంటూరు, తమిళజిల్లాలు దక్షిణ కెనరా, కూలపూరు. ఈ పోలింగు పూర్తి అవకముందే మద్రాసురాష్ట్రంలో కాబోవు పక్షభాగం ఎన్నికల పూర్తి అయినట్లే.

పార్లమెంటరీ నియోజకవర్గాలు ఏకసభ్య నియోజకవర్గాలే గనుక 10 మంది పార్లమెంటుసభ్యులు ఎన్నిక అవుతారు ఇందులో ద్విసభ్య నియోజకవర్గమైన విశాఖలో స్వతంత్ర అభ్యర్థిగా మల్లుదొర పోటీలేకుండా యిదివరకే గెల్చారు పార్లమెంటుకు పోటీ చేస్తున్న కృషికార్ పార్టీజాయకుడు యస్. జి రంగా, వి శివరావు, ఒ వి. అలగేశన్, యూ ముత్తురామ ప్రస్తుత పార్లమెంటులో సభ్యులు

గుంటూరు నియోజక వర్గం నుండి పార్లమెంటుకు నిలబడిన యస్. జి రంగాగారికి, కాంగ్రెసు, కె యం. పి. స్వతంత్ర అభ్యర్థులు పోటీచేస్తున్నారు దక్షిణ కెనరాలో వి. శివరావుకు గూడా యిద్దరి

అనంతపురం పార్లమెంటు శాసనసభ నియోజకవర్గాలలో

రేపు 9 వ తేదీన పోలింగు

మద్రాసు, జనవరి 7 ఆంధ్ర ప్రాంతంలో అనంతపురం పార్లమెంటు నియోజకవర్గంలో దానికి చెరిఉన్న ధోన్, కల్యాణదుర్గం (2) తాడిపత్రి అనంతపూర్ శాసన సభ నియోజక వర్గాలలోనూ, జనవరి 9 వ తేదీన పోలింగు ప్రారంభమౌతుంది ఈనియోజకవర్గం మొత్తం ఓటర్ల సంఖ్య 3,64,229 అనంతపురం పార్లమెంటు స్థానానికి ముగ్గురు పోటీచేస్తున్నారు 1 కాంగ్రెసు, ఒక కె, యం పి 1 స్వతంత్రి

శాసనసభ స్థానాలు (కల్యాణదుర్గం 2 స్థానాలు సహా) బరిలోకి 9 మంది పోటీచేస్తున్నారు కాంగ్రెసు 5, కె యం పి 4, కమ్యూనిస్టు 2, పోలీసు 1, స్వతంత్రులు 7 గురు

పోటీచేస్తున్న పార్టీల అభ్యర్థులు వాటి ఎన్నికచిహ్నాలు యీ దిగువ పొందు పరుస్తున్నాం

కాంగ్రెసు కాడికట్టిన రెండెడ్లు కె యం పి గుడిసె, కమ్యూనిస్టు ధాన్యంకంకి కొడవలి, పోలీసు టోపీ, స్వతంత్రులు గుర్తులు జారీ పేర్ల ప్రక్కన ఉదహరిస్తున్నాము

అనంతపురం పార్లమెంటు

1 జనవరి స్థానము ఓటర్ల సంఖ్య 3,64,249

అభ్యర్థులు పైడిలక్ష్మయ్య (కాం) రామారెడ్డి (కె యం పి) పి బయ్యపరెడ్డి (స్వ)

శాసనసభ స్థానాలు

ధోన్

1 జనవరి స్థానం ఓటర్ల సంఖ్య 78,564.

అభ్యర్థులు:-నిజర్తివెంకటసుబ్బయ్య (కాం) పెద్దాలక్ష్మయ్య (స్వ పుష్పం) కొత్తకె వెంకటశెట్టి (స్వ. ఎక్కు పెట్టిన విల్లు)

కల్యాణదుర్గం

1 జనవరి స్థానం 1 రిజర్వుడు స్థానం ఓటర్ల సంఖ్య 1,48,639

అభ్యర్థులు (జనవరి) ఎండా వారాయణప్ప (కాం) కె హెచ్ కృష్ణమూర్తిరావు (కె యం పి) వి. ఎర్రిస్వామి (కమ్యూ) జి సి వెంకన్న (సో) ముదుబూరి రామప్ప (స్వ కూలు) జాగిరెడ్డి (స్వ ఒంటె) బి కిరణప్పశెట్టి (స్వ రెండాకుల రెమ్మ)

రిజర్వుడు: పంతప్ప (కాం) వి అంజప్ప (కె. యం. పి) జాగప్ప (స్వ పుష్పం).

తాడిపత్రి

1 జనవరి స్థానం ఓటర్ల సంఖ్య 69867.

అభ్యర్థులు: కె సి. జాగిరెడ్డి (కాం) చల్లా సుబ్బరాయుడు (కె. యం. పి) కులశేఖరరెడ్డి (స్వ ఒంటె)

అనంతపురం

1 జనవరి స్థానం: ఓటర్ల సంఖ్య 68169

అభ్యర్థులు: నీలం సంజీవరెడ్డి (కాం) అలుకుంటవారాయణప్ప (కె యం పి) టి జాగిరెడ్డి (కమ్యూ)

ఉద్గిర్‌లో కాంగ్రెసుకు ఘనవిజయం

హైదరాబాదు, జనవరి 7: ఉద్గిర్ జంట నియోజకవర్గంలో రెండు స్థానాలూ కాంగ్రెసువారే గెలిచారు ఇక్కడి రిజర్వుస్థానానికి తులసీరాం (కాంగ్రెసు)గారు పోటీ లేకుండా ఎన్నికకావడం ఆంధ్రపత్రిక పాఠకులకు తెలిసిందే జనరల్ స్థానానికి మాధవరావు వెంకటరావుగారు (కాంగ్రెసు) ఇప్పుడు ఎన్నికైనారు

ఇక్కడి వోట్ల మొత్తం 1,09,861 పోలైనవోట్లు 46,678

మాధవరావువెంకటరావు(కాం)81,945
కె మనోహరప్ప (స్వ) 14,728

మద్రాసు సిటీ ఇంప్రువ్‌మెంటు ట్రస్టు మందవల్లి అభివృద్ధి ప్రణాళిక

మందవల్లి అభివృద్ధి ప్రణాళిక ముఖ్యంగా తిక్కవరపు రమణమ్మ గల వారికిగాను ఏర్పడింది ఈ ప్రదేశంలోని భూములను వాడాపు అన్నిటిని మద్రాసు సిటీ ఇంప్రువ్‌మెంటు ట్రస్టువారుకొన్నారు లేఔట్ ప్రకారం ప్లాటు 1 కి అరగ్రాండు నుంచి 4 గ్రాండ్లవరకు విశాలం గల 567 ప్లాటులు ఉన్నవి వీటిలో పెద్ద ప్లాటు తిక్కవ సీటెవస్థయి, విద్యుద్దీప్తి, మురుగునీటిపారుదల మొదలగు పదుపాయాలను ట్రస్టువారు కల్పిస్తారు చిన్న పిల్లల ఆటస్థలం, పాఠశాలకు ఆటస్థలం, పరూజకేంద్రం, మార్కెట్ పాఠశాలలకు కూడ ఏర్పాటు చెయ్యబడింది ఈ ప్లాటులను ప్రజలకు స్వోపయోగార్థం తమ (ట్రస్టు) పర్యవేక్షణ క్రింద ఇండ్లు కట్టుకొనటానికి గాను అమ్మటంట్రస్టువారికు ద్వేష మైయున్నది తిక్కవ వరకంబడిగల వారిలో ఎక్కువ మందికి కొనలేని డబ్బు లేక పోవచ్చును కాబట్టి వారికి పాటు కొనుక్కు నేందుకు ఆర్థిక సహాయం సమకూర్చుటానికి ఒక కో-ఆపరేటివ్ సొసైటీని ఏర్పరుపదలిచి పెట్టబడివున్నది స్థలాల క్రమంలో సహా ఈ ప్రణాళిక యొక్క యావత్తుఖరీదు రు 31 లక్షలు ఈ ప్రణాళిక అమలు పరచుట ఆరంభ మైనది ఈ ప్లాటు అమ్మకమునుగురించిన ప్రకటన ఈ పత్రికలో స్థలాంతరమున వెలువడియున్నది ప్లాటు కొనదలచిన వారు ట్రస్టువారికి వ్రాయవచ్చును.

కడపజిల్లా రైతులకు రు. 6 లక్షల తక్కావీ బుణాలు

క్షామనివారణ కృషిలో ప్రభుత్వశ్రద్ధ

కడప, జనవరి 4: వర్షాభావంవల్ల నష్టపోయిన రైతులకు సహాయంచేసే పుణ్యకార్యంలో తక్కావి బుణాలను మంజూరు చేసే విషయంలో స్పెషల్ తహశీల్దారు, డిప్యూటీ తహశీల్దారులను జాగుచెయవద్దని కోరుతూ జిల్లా కలెక్టరు సి బి కేశవాండరూ రైతులకు తాఖీదులు పంపారు ఈ జిల్లాలో ప్రభుత్వం రు 6 లక్షలవరకు తక్కావీబుణాలను పంచాలని ఎంచుకొన్నది ఈ మొత్తంలో అప్పటికే రు. 1 లక్ష రైతులకు పంచిపెట్టారు కూడా మిగిలిన మొత్తం మంజూరు త్వరలో జరుగబోతున్నది

ఈ జిల్లాలో క్షామనివారణకు ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమంపట్ల రైతులోకం హర్షాన్ని వెలిబుచ్చుతున్నది ఇటీవల రెవెన్యూబోర్డు సభ్యుడువచ్చి జిలా అంతటా పర్యటించి, చేయదగ్గ సహాయాలను గూర్చి చేసిన సిఫార్సులనుకూడా యీ రైతులు ఘనంగా ఆమోదిస్తున్నారు.

అయితే జిల్లాలనుండి పశువుల మేతను దిగుమతి చేయించే విషయమై జిల్లా కలెక్టరుగారు జిల్లాలోని అడవి శాఖాధికారులతో సరూలోచనలు జరుపుతున్నారు

బద్వేలు, రాజంపేట, సిద్దోటి తాలూకాలలో శిశెంబరులో ఆరంభం కావలసిన శిక్షణపనుల కార్యక్రమాన్ని ఏప్రిల్ వరకూ పొడిగించి వేస్తూ కలెక్టరు జారీచేసిన వుత్తరువును ప్రభుత్వం అమోదించినట్లు తెలుస్తున్నది. స్వ వి

మద్యనిషేధచట్ట వుల్లంఘనలు. అరెస్టులు

కడప, జనవరి 4 అసిస్టెంటు ప్రొహిబిషన్ ఆఫీసరు పి. వి కృష్ణారావుగారు, సబ్ యిన్‌స్పెక్టరు ఎస్ సుబ్బరామరెడ్డిగారి సహాయంతో యీ పట్టణ పరిసరాలలో నే అనుమానం తగిలిన అనేక ప్రాంతాలపై దాడిజరిపి, 27 సీసాల కాపు జారా పట్టుకొన్నారు ఈ సందర్భంలో వడ్డి సుబ్బన్న, అబ్దుల్ రహీమ్, పిన్నూ పాషా అనువారిని అరెస్టుచేశారు. (స్వ వి)

నీటికై తిరుపతి పౌరుల ఆందోళన

తిరుపతి, జనవరి 3: మాజీ చైర్మన్ ఎం. శ్రీనివాసాచారిగారి అధ్యక్షతనను నిన్న జరిగిన పౌరసభలో వి.నరసయ్యటి ఎం పి శ్రీనివాసాచారిగారు యీపట్టణంలో తిండిగింజలకు త్రాగునీటికి ఎంతగా బాధలు పడవలసి వస్తున్నదీ వివరించారు వాటికి తీర్చమౌతున్న యీ నీటి ఎద్దడి విషయంలో యింకా శ్రద్ధ తీసుకోమని పురపాలక సంఘాన్ని కోరుతూ ఒక తీర్మానం చేశారు. గ్రామ్ పాలుల త్రవ్వించమని యిప్పుడు వున్న బాటిలో పూడికలు తీయించమని పురపాలక సంఘాన్ని కోరారు. పుష్కరాల తరబడి మరుగున పడివున్న కళ్యాణి—స్వర్ణముఖి సంగమ నీటి పరిధరా నీరును అమలుజరుపమని ప్రభుత్వాన్ని కోరారు

పట్టణంలో విద్యుద్దీపాల సంఖ్య పెరిగియే పట్టణ వాసులకు యిబ్బంది కలిగిస్తున్నందువల్ల గంజపోసి శ్రేణిని స్థాపించమని దేవస్థానం అధికారులను జిల్లా కలెక్టరును కోరుతూ మరొక తీర్మానం చేశారు.

యాత్రికులకు, వాసులకు నీటి వర ఫరాచేయమని దేవస్థానం అధికారులను కోరారు

స్థానికసంస్థల యిన్‌స్పెక్టరుగారు యిక్కడ మకాంచేసినప్పుడు వారికి యిక్కడ నీటి కోసం ప్రజలుపడే బాధలు తెలియచెప్పి, అవసర చర్యలు అమలుకై ప్రభుత్వానికి తగిన సిఫార్సులు చేయించేందుకు ఎం శ్రీనివాసాచారి, టి ఎ పి శ్రీనివాసాచారి యార్, జి ఎస్ రామయ్య (మునిసిపల్ చైర్మన్), ఎస్. పేలు మొదలియార్ గార్లతో ఒక సంఘం ఏర్పాటైంది (స్వ. వి)

తిరుపతిలో కృతిసమర్పణ కవి సత్కారాలు

తిరుపతి, జనవరి 3: చే బ్రోలు సుబ్రహ్మణ్యశర్మగారి గృహంలో కతి శ్రీనివారంవాడు పి వి రామానుజస్వామిగారి అధ్యక్షతనను జరిగిన సభలో శర్మగారు తమ గురువైన కంభంపాటి సుబ్రహ్మణ్యశాస్త్రిగారికి తాము రచించిన 'మనోహరం' అనే ఖండకావ్యాన్ని కృతిసమర్పణం చేశారు పద్మగోపరాజు లక్ష్మీజీవిగారి ప్రార్థనలతో ప్రారంభమయింది. తోరాది రామకృష్ణయ్య, కె దక్షిణామూర్తిశాస్త్రి, వైపోమేశ్వరశర్మ, ఎ హనుమచ్ఛాస్త్రి, కె రామయ్య, అప్పల్ల సోమేశ్వర శర్మగార్లను సభ్యులనిండబడ్డారు: కె యతిరాజులు గారు 'మనోహరం' కావ్యాన్ని పఠించి వినిపించారు. రామానుజస్వామిగారు శర్మగారి వి ఆశీర్వదించారు

81 వ శర్మగారి జన్మదినోత్సవ సందర్భంలో ఎ హనుమచ్ఛాస్త్రిగారి అధ్యక్షతనను సభ జరిగింది శర్మగారు తాము రచించిన 'శ్రీ మనోహరం' అనే కావ్యాన్ని శ్రీ వంకచేశ్వరునికి కృతి సమర్పణం గావించారు రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ (ప్రభృతులు పలువురు, హోజరైనారు శివనుడులు గారు ప్రార్థనలుచేశారు ఎం. పద్మాకర రెడ్డిగారు కావ్యాన్ని పఠించి వినిపించారు కవిపండితులు శ్రీ రంగాచార్యులు హనుమచ్ఛాస్త్రి, పి వెంకట్రామయ్య, కె సుబ్బరామశర్మ, పరిసరాలకు అధ్యక్షులు గారు ప్రార్థనలుచేశారు. (స్వ వి)

షార్టుహాండ్ పరీక్షా ఫలితాలు

మద్రాసు, జనవరి 5: గత అక్టోబరులో ప్రభుత్వం జరిపిన షార్టుహాండ్ లో యు డి, హయ్యరు పరీక్షల ఫలితాలు:

షార్టుహాండ్ (ఇంగ్లీషు) లోయర్ గ్రేడు

ప్రథమశ్రేణి 118 216 1834 86 2003 95 114 275 325 28 468 844 909 3089 131 401 88 88 701 772 4569 819 5241 885 936 6195 644 7555.

ద్వితీయశ్రేణి 17 39 41 56 57 76 185 90 441 564-ఏ 92 98 752 58 55 90 800 91 94 922 79 1087 41 48 72 78 1118 67 1295 1518 1601 46 53 58 1793 1838-ఏ 88 89 41 42 44 46 2001 88 91 98 94 98 99 2100 08 04 15 16 18 2272 2321 22 24 27 29 టు 32 34 37 2409 52 66 67 70 71 72 74 75 77 78 79 2565 2668 40 47 85 2710 13 టు 20 85 88 2834 86 42 48 96 97 2900 4 7 70 3001 2 69 70 81 82 టు 85 3129 36 37 58 60 65 3232 84 86 76 79 80 82 83 3337 38 39 41 88 87 90 91 94 3400 84 87 89 3527 28 35 55 3601 2 8 3744 46 55 టు 57 59 60 62 64 టు 67 71 3854-ఏ 95 3953 4004 45 86 92 4288 4322 28 51 52 56 80 4424 25 58 56 68 66 99 4502 6 67 4601 2 25 27 4701 6 4815 17 18 22 83 90 5010 టు 12 5111 15 45 5212 38 42 43 5337 టు 39 44 45 47 50 54 55 5422 24 5517 21 5619 టు 21 52 5722 25 58 57 59 60 68 టు 65 67 70 5829 38 84 86 57 5937 47 57 61 69 6108 4 18 98 6237 6447 83 6520 62 94 6632 34 87 91 6807 79 7004 49 78 7188 84 7241 52 75 85 98 7302 58 65 67 68 7481 56 57 58 61 62 7481 88 7644 55 57 58 62 85 89 7720 21 42 69 7798

షార్టుహాండ్ [ఇంగ్లీషు] హయ్యర్ గ్రేడ్

ద్వితీయశ్రేణి: 191 టు 198 587 628 740 1170 71 1348 1515 1647 1725 2011 12 2119 20 23 26 టు 29 2388 40 88 2480 82 88 2591 94 2648 2849 2926 28 75 3048 71 3286 3406 3500 3741 47 79 86 98 3900-ఏ 60 4095 4106 4359 61 4491-బి 4507 4680 5148 5860 5771 5839 6105 6288 89 6486 6564 టు 66 68 6618 20 48 6784 7839

షార్టుహాండ్ [తెలుగు] లోయర్ గ్రేడ్

ప్రథమశ్రేణి 536 మాత్రం
ద్వితీయశ్రేణి: 1875 మాత్రం.

షార్టుహాండ్ [తెలుగు] హయ్యర్ గ్రేడ్

ప్రథమశ్రేణి: 1815 1816
ద్వితీయశ్రేణి: 3800 మాత్రం.

ప్రభుత్వ పరీక్షలకు రుసుములు చెల్లించే గడువు

మద్రాసు, జనవరి 3: ఏప్రిల్‌లో జరిగేసివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ పరీక్షలు, వ్యవసాయం, వాణిజ్యం, టెక్నికల్ పరీక్షలలో జరిగే పరీక్షలకు హాజరు కాగోరేవారు జాబ్బాబ్బా లేకుండా 31 లోగా రుసుములు చెల్లించాలి రు 1 జాబ్బాబ్బాతో ఫిబ్రవరి 15 వరకు కట్టవచ్చు

సైదాపేటలో విద్యావిషయిక ప్రదర్శనం

మద్రాసు, జనవరి 5: బాలబాలికల మద్రాసురాష్ట్ర విద్యావిషయిక ప్రదర్శనం యీ ఏడు సైదాపేట టీచర్స్ కళాశాలలో యీ 9 నుంచి 13 వరకు జరుగబోతున్నది ఇందు ప్రాథమిక విద్య, ప్రౌఢవిద్యకవిద్య, వ్యాయామవిద్య మొదలైన అనేక విషయాలకు సంబంధించిన వస్తువులు యిందువుంచుతున్నారు ప్రదర్శనాన్ని ఆర్థికమంత్రి కొజవాడి గోపాలరెడ్డిగారు నాటి సాయంకాలం 4 గంటలకు ప్రారంభించవేస్తారు నాటి సాయంకాలమే 5 గంటలకు జరుగబోయే వ్యాయామ ప్రదర్శనలకు గవర్నరుగారు అధ్యక్షతవహిస్తారు. ఈ ప్రదర్శనంలో రాష్ట్రంలోని అనేక పాఠశాలల విద్యార్థులు పాల్గొంటున్నారు

కొందిశీకుల చరాస్తి విక్రయ గడువు

భారత ప్రభుత్వానికి పాకిస్తాన్ సూచన

న్యూఢిల్లీ, జనవరి 6 ఇండియాకు కొందిశీకులై వచ్చిన శరణార్థుల స్వంతి సామ్యులు, గృహోపకరణాలు మొదలైనవాటిని గ్రహించడానికి, అమ్ముకోడానికి ఒక గడువును నిర్ణయించవలసి మంచిదని, ఆ గడువు లేదీ తర్వాతి వాటి వేలం చేయడానికి ఏర్పాటు జరగాలని పాకిస్తాన్ భారత ప్రభుత్వానికి సూచించినట్లు తెలుస్తున్నది

అయితే భారత ప్రభుత్వంవారు ఈ సూచనకు అంగీకరించలేదని, ఈ విషయాన్ని గూర్చి సమూలాలోచించడానికి ఒక సమావేశం ఈ రెండు దేశాల ప్రతినిధుల మధ్య జరిగితే బాగుంటుందని సూచించినట్లు తెలుస్తున్నది ఈ సూచనను గూర్చి పాకిస్తాన్ ప్రభుత్వం ఆలోచించి, ఆఖరికి అందుకు ఒప్పుకున్నట్లుగూడా వినిపిస్తున్నది అయితే ఈ సమావేశం ఏ తేదీనాడు, ఎప్పుడు జరుగుతుందో ఇంకా నిర్ణయం కాలేదు.

పోగా ఇప్పుడు పాకిస్తాన్ చేసిన పై సూచనను గూర్చి వ్యాఖ్యానిస్తూ ఢిల్లీ వర్గాలవారు, కొందిశీకులు అప్పటికి తిరిగివచ్చిన ఆస్తినంతా కాలయడానికి చేసిన మరో ఎత్తుగా అభివర్ణిస్తున్నారు పాకిస్తాన్ ఈ సూచనచేస్తూ ఇండియాకుతందచేసిన ఉత్తరంలో "భారతదేశానికి తిరిగిపోయిన కొందిశీకుల ఆస్తి విలువ బాగా పడిపోయింది ఇప్పుడు దాన్ని కాపాడటం కూడా చేతిదండుగ వ్యవహారంగా కన్పిస్తున్నది" అని వ్రాసింది. పైగా 1952 ఫిబ్రవరి 16వ తేదీని గడువు లేదీగా నిర్ణయించవలసిందని కోరుతూ, ఆలోచన ఈ అస్తులను పొందడానికిగాని, అమ్ముకోడానికిగాని తగిన ఏర్పాట్లు ఆ కొందిశీకులు చేసుకోవటం కొద్దిగా అని తనకు తోస్తున్నట్లు పాకిస్తాన్ వ్యక్తం చేసింది

అసలు ఈ అస్తులకు సంబంధించి 1950 జూన్‌లో ఒక ఒప్పందం ఈ రెండు దేశాలమధ్య ఈఅస్తుల విషయమై జరిగింది దీనిప్రకారం రెండు దేశాల వారూగూడా కొందిశీకులకు అస్తులను కంటతీసుకుపోవడానికి లేకపోతే స్వయంగా అమ్ముకోడానికి అంగీకరించారు కాని ఆ తర్వాత పాకిస్తాన్ ప్రభుత్వం అట్టి కదుపకుండా బందోబస్తుచేసింది దీనివల్ల ఆ సదుపాయాన్ని ఇవ్వనిరాకరించింది ఏజాయింటు స్టాక్ కంపెనీల అస్తివిగాని తీసుకుపోనీయలేదు సరిగదా, తాము వశపరచుకొన్న అస్తులకు పరిపోరంకూడా ఇవ్వలేదు

మధ్యప్రాచ్య కల్లోల మూలకారణం

పాన్‌ఫ్రాంసిస్కో, జనవరి 4 లెబనానులోని కాలిఫక్స్ క్రయిస్తవుల పవిత్రమైన కార్నిలల క్రిసిటీ పీటరుగారు నేడు అమెరికాలో పాన్ ఫ్రాంసిస్కో నగరమందు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ యిలా అన్నారు.

విదేశీయులు పెద్ద వ్యాపారసంస్థల వలలో చిక్కుకొనకుండా తప్పించుకొనుటకై పరిష్కారయోగ్యం, యీ అల్లరులోను ఇటీవల ఆ రెండు దేశాలలోను ప్రతిఘటనోద్యమము ప్రారంభింపబడినది. ఈ దేశాలవారు స్వతంత్రంగా ఉండవలెనని కోరుతున్నారు. గమనిస్తే, పోయిటురస్యాను పీఠం ఆక్రమించడం అర్థికంగా దుర్బలస్థితిలో ఉన్న రాజ్యాలకు అమెరికా ప్రెసిడెంటయిన ట్రూమాను తన సంకల్ప ప్రణాళికలో చెల్లడించిన జాల్గవ అంశము పనుపరించి యీ వెనుకబడిన దేశాలకు ఆర్థికసహాయమును చేయుట మాత్రంగా యీ మధ్య ప్రాచ్య రాజ్యాలు రస్యాను ఆక్రమించకుండా నివారించవచ్చును.

అణ్వస్త్రాల ప్రయోగం

వాషింగ్టన్, జనవరి 5: అణ్వస్త్రాలను అవసరం వచ్చినప్పుడు ఏవిధంగా ఉపయోగించాలి అన్న విషయమై అమెరికా అణుశక్తి కమీషన్‌వారు రక్షణ శాఖవారునుకలిసి ఒకపథకాన్ని తయారు చేస్తున్నారు. ఈ పథకం జనవరి మాసాంతానికల్లా తయారు కాగలదనివిషయజ్ఞులవల్ల తెలుస్తున్నది.

నైరు రేళలలో మార్పులు

ఈ నెల 17వ రైల్వే సలహా సంఘ చర్చ

దుగ్గిరాల జనవరి 5 1953 ఏప్రిల్ నుండి రైళ్ల రాకపోకల వేళలలో మార్పుల అవసరం గురించి, దక్షిణ రైల్వే సలహా సంఘం, యీ నెల 17వ తేదీన సమావేశమై చర్చించగలదనీ తేదైనా మార్పులు అవసరమైతే తెలియపరచాలని, సలహా సంఘసభ్యుడు యస్. పంకటరాయణం (తుమ్మపూడి తెనాలి తాలూకా) గారు వ్రాస్తున్నారు

ధాన్యసేకరణ అంకెలు

మదరాసు, జనవరి 5: రాష్ట్రంలో 1951 ఆక్టోబరువరకు సేకరణప్రమాణంలో నూటికి 90 వంతులు అవగా 9,36,605 టన్నుల ధాన్యం సేకరించబడింది. సేకరణప్రమాణం 10,54,140 టన్నులు

డిసెంబరు 29 లో అంతకు పైన వారంలో 8454 టన్నుల సేకరణ జరిగింది.

శ్రేయోరాజ్యంలో ఆశలు, ఆందోళనలు

హైద్రాబాద్‌లో కాంగ్రెస్‌ప్రభుత్వం చేసిన కృషి సమకూరిన ఫలితాల సమీక్ష

హైద్రాబాదు రాష్ట్రంలో పరిపాలన వ్యవహారాలలో కాంగ్రెస్ ప్రవేశించినాటికి పరిస్థితులు ఒక విధంగా లేవు పోలీసుదర్యాప్తు అనంతరం ప్రజలకు స్వాతంత్ర్యం లభించి, అవచ్చిన స్వాతంత్ర్యం తోపాటు ఎక్కువైన కొత్తఆశలు తలెత్తాయి ముఖ్యంగా కార్మిక జనసమూహంలో ఒక కొత్త ఉత్సాహం కలత్తింది ఈ ఉత్సాహం కొన్ని కొన్ని సందర్భాలలో సమ్మె కట్టుటకు, ప్రత్యక్ష చర్యలకు దారి తీసింది రాష్ట్రంలో ఎన్నో సమ్మెలు జరిగాయి 1949-50 బ్రహ్మాండమైన సమ్మె జరిగింది. వచ్చిన స్వాతంత్ర్యాన్ని సమాహార పరచుకోవడం ఇంకా సరిగ్గా జరక్కముందే ఈ కార్మిక సమస్య ఇట్లా రూపొందడంవల్ల కొత్త పరిస్థితులు రూపొందివున్నాయి ఉత్పత్తి తగ్గిపోయింది. కార్మికులకు 6 లక్షల రోజుల వేతనం నష్టమైపోయింది ఇట్టి పరిస్థితులలో 1950 జూన్ మాసంలో కాంగ్రెసు పరిపాలన వ్యవహారాలలో ప్రవేశించింది.

కాంగ్రెసు అధికారంలో భాగస్వామ్యాన్ని వహించడం ప్రారంభించిన దగ్గరనుంచి, ఈ కార్మిక సమస్య ఏ విధంగా పరిష్కారసమంగా పరిణమించింది ఈ కింది పట్టికను చూస్తే తేలిపోతుంది

వరుస సంఖ్య	సమయం	కార్మికుల సంఖ్య	1949 అక్టోబరునుంచి 1950 సెప్టెంబర్ వరకు	1950 అక్టోబరునుంచి 1951 సెప్టెంబరువరకు
1.	1949-50 (ఏప్రిల్ మొదలు మార్చి వరకు)	54	408736	
2.	1950-51 (ఏప్రిల్ నుంచి మార్చి వరకు)	68	50725	
3.	1951 (ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు)	18	20928	

ఈ పట్టీనిబట్టిచూస్తే హైద్రాబాదు కాంగ్రెసు అధికారం తీసుకోవటం లభించిన అనంతరం పారిశ్రామిక రంగంలో ఏవిధంగా శాంతిసెలకొన్నదీ వ్యక్తం అవుతున్నది. మరి ఈ శాంతి సమీపభూతకు వారికి 1950-51 లో 12 మాసాలు, 1951 ఏప్రిలునుంచి సెప్టెంబరువరకు అయిదుమాసాలు మొత్తం 18 మాసాలు పట్టింది. ఈ 18 మాసాల కృషిఫలితంగా రాష్ట్రానికి పారిశ్రామికంగాకలిగిన కేటు ఏమిటి అంటే పారిశ్రామిక వస్తూత్పత్తి ఖచ్చితంగా పెరగడమేనని చెప్పాలి. అందుకు ఈ క్రింద పట్టి నిదర్శనం:

ఉత్పత్తి

వరుస సంఖ్య	సరుకు రకం	1949 అక్టోబరునుంచి 1950 సెప్టెంబర్ వరకు	1950 అక్టోబరునుంచి 1951 సెప్టెంబరువరకు
1.	సిమెంటు	టన్నులు 169802	179788
2.	కాగితం	హండ్రెడ్ వెయిట్లు 75706-40	99948-20
3.	బందరాకు	,, 885641	464851
4	ప్రత్తిపరకులు	ఎల్ బి పౌనులు 19271566	19758680

మరి ఇది ఇట్లా సాధ్యం కావడానికి ప్రభుత్వం ఏ సేవిపనులు చేసింది? కార్మిక మంత్రి శ్రీ వి. వి. రాజా ఏవిధంగా, కష్టంగావున్న పరిస్థితిని దక్కబరచడానికి కష్టించాడు? హైదరాబాదులో ఇంతకు పూర్వం ఎప్పుడుగాని కార్మికుల వేతనాలు ఒక రకంగా వుండేవికావు ఇప్పుడు వేతనాల చెల్లింపుల చట్టాన్ని ఖచ్చితంగా అమలు జరిపి, ఈ వేతనాలు ఒక క్రమంలో వుండేటట్లు చూచాడు. పరిశ్రమలలోకాక ఇతరత్రా పనిచేస్తున్న కార్మికుల వేతనాన్ని, గ్రామకుల వేతనాన్ని ఒక చట్టానికి తెచ్చి కనీస వేతనం 53 రూపాయలుగా నిర్ణయించాడు ప్రభుత్వంతాలూకు కృషులలో పనిచేసే వారి జీతాన్ని గూడా 52 రూపాయలకు పెంచాడు ప్రాకృతికమైన జనన, మరణ విషయంలో గూడా కనీస వేతనాల చట్టం అమలు జరిగేటట్లు చూశాడు

నిజానికి తోడు హైద్రాబాదును అన్ని విధాలుగానూ, ఇండియాలో సమీకరించిన కారణం వల్ల కార్మికశాఖల చట్టము, కనీస వేతనాల చట్టమూ ఇవ్వడం గూడా అన్ని రాష్ట్రాలలో లాగానే అమలులోకి వచ్చాయి ప్రభుత్వం వారు సెలకొల్పిన పరిష్కార యంత్రాంగం కార్మికులలో మంచి ఉత్సాహాన్ని విశ్వాసాన్ని కలిగించింది హైద్రాబాదు కార్మిక న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులవల్ల 18000 మందికి పైగా కార్మికులు లాభాన్ని పొందారు 83 లక్షల రూపాయల పైగా వారి ఆదాయం పెరిగింది వేతనాల ద్వారాను, బోనస్‌ల ద్వారాను, కలుపు భత్యాల ద్వారాను, మరి ఇతర మార్గాల ద్వారానేగాక, పరోక్షంగా పేరుకట్టిన లాభాలు మరికొన్ని వున్నాయి

దుకాణాలు, కర్మాగారాల చట్టాన్ని అమలు జరపడంవల్ల 16 ముఖ్య వ్యాపార కేంద్రాలలో 50 వేల మంది గుమస్తాలకు పని దినాలు ఒక క్రమంలో పడ్డాయి అదికాక ఇతర రాష్ట్రాలలో అమలులో వున్న ఇట్టి చట్టాలకు ఈ చట్టానికి ఒక భేదం వుంది ఆ చట్టాల్లో కట్నాలను సూర్చి ప్రస్తావిలేదు ఇందులో అట్టి అంశంగూడా చేర్చబడింది ఈ సందర్భంలో పేర్కొనదగిన చట్టం మరొకటి వుంది. అది కార్మికుల గృహవసతులకు సంబంధించింది త్వరలో ఇది చట్టరూపాన్ని ధరించబోతున్నది దీనివల్ల 10 వేల గృహాలు కట్టే అవకాశము కల్గుతుంది ఇవన్నీ పూర్తి అయ్యేటప్పటికి 8 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయి మొదటి దఫాగా 1000 ఇళ్లు కడతారు ఇందుకు ఖర్చు 80 లక్షలు.

అదికాక హైద్రాబాదులో గ్రేడెడ్ యూనియనిజం అభివృద్ధికి ప్రభుత్వం మంచిదోహదం ఇచ్చింది యీ గ్రేడెడ్ యూనియనిజం అంటే ఎట్లా వుండాలో బోధించేందుకు ప్రభుత్వం పాఠశాలలు నడిపింది ఈ పాఠశాలల్లో ఎన్నో యూనియన్‌లు పాల్గొని కార్మికులలో ఐక్యతకు, వ్యక్తీకరణానికి మంచి బోధనాన్ని చేశాయి 1949 ముందు 60 గ్రేడెడ్ యూనియన్‌లకు మించి హైద్రాబాదులో లేవు 1951 లో 188 దాకా రిజిస్టరు అయినాయి ఈ పాఠశాలలు సేవాగా కార్మికుల ఉపయోగార్థం శ్రీ జాతీయ కేంద్రాలు, శ్రేయో కేంద్రాలు గూడా నెలకొల్పబడినాయి పనిలేని వారికి పనిచేయార్చడానికి, సైన్యంలో అవసరమైనంత మంది వారికి కృత్రిమ కల్పించడానికిగూడా ప్రభుత్వం గట్టి ప్రయత్నంచేసింది ఫ్యాక్టరీ చట్టాన్ని అల్ప కర్మాగారాలపట్లగూడా అమలు పరిచేందుకు పూర్వం 800 నుంచి పనిచేసేచోట 1600 మందికి పని లభించే పాఠశాలలు ఏర్పడ్డాయి.

ఈ విధంగా ప్రభుత్వంచేసిన ఇన్ని పనులవల్ల కార్మికుల ప్రతిపత్తి, కార్మికుల జీవితం అభ్యున్నతిని పొందడమేగాక పారిశ్రామికంగా రాష్ట్రంలో శాంతి సౌభాగ్యాలు నెలకొన్నాయి.

విజయవాడలో దివ్యజ్ఞాన సమావేశం

విజయవాడ, జనవరి 4: మద్రాసు రాష్ట్ర దివ్యజ్ఞాన (4 వ) సమావేశం విజయవాడలో యీ 26, 27 లలో జరుగనున్నది సమావేశాన్ని మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి ప్రతిపాటి సత్యనారాయణపంతులుగారు ప్రారంభింపచేస్తారు. ప్రారంభసభ వి. సుబ్రహ్మణ్యం డా॥బి ఎల్. ఆత్రేయ, ప్రొఫెసర్ రామానుజాచారి జటావల్లభుల పురుషోత్తం ప్రభృతులు ప్రసంగిస్తారు.

లారీక్రిందపడిన బాలుని మృతి

నిడదవోలు, జనవరి 4: నిన్న సమీప్రగూడెంవద్ద పిల్లి వెంకన్నకురూరుడు (హరిజనులు) 18 సం రంలవాడు లారీ క్రిందబడి చనిపోయినాడు యింతవరకూ లారీ ఆచూకీ తెలియలేదు నిడదవోలు పోలీసు సబు యిన్‌స్పెక్టరుగారు ఆచూకీ తీయుచున్నారు.

ప్రకటన

ముస్లింలీగ్ జిందాబాద్

కళ్యాణదురం, గుత్తి నియోజకవర్గ శాసనసభ ముస్లిం ఓటరులకు మనవి

మనహృదయీయ సోదర సోదరీమణులారా!

ఆల్ ఇండియా ముస్లింలీగు

ప్రసిడెంటుగారు, మద్రాసు శాసనసభకు కళ్యాణదుర్గం, గుత్తి నియోజకవర్గాలనుండి నిలిచివుండు స్వతంత్రి (Indipendent) అభ్యర్థి శ్రీ కె రమణప్పశెట్టిగారిని బలపరచినారు. శాసనసభకు నియోజకవర్గమునకు రెండు ముస్లిం సహోదరులందరును కిరణప్పశెట్టిగారి "రెండాకులు, ఒక రెమ్మ" గల పెట్టెలో తమ ఓట్లను వేసి సంపూర్ణ విజయముచేసి గెల్పించ ప్రార్థన.

ఇట్లు తమ విశ్వాసమిత్రుడు,

(Sd)-M. మహమ్మద్ ఇస్మాయిల్,
ఆల్ ఇండియా ముస్లింలీగ్ ప్రసిడెంట్
(మద్రాసు)

బొంబాయి వెండిబంగారుమార్కెట్

బొంబాయి, జనవరి 7: నేటి మధ్యాహ్నం 3-0గం కు బొంబాయి బం



గాస్ లాంతర్లు 400 కాండిల్ పవర్ నిక్ల్ పాలిష్ బ్రాండు క్రొత్త వరుసు 10 సంలు పూచీ

దీని భాగములు చాలకాలం మనును శుద్ధమైనవి అమెరికాలో చేయబడినవి పెద్దవైన కిరోసిన్ ఆయిలు వాడవలెను మార్కెటులో అట్టి ఐదు యితర వాటి కంటె శ్రేష్ఠమైనవి వత్తి రెంచి వగైరాలతో ఖరీదు రు 39/- పోస్టేజి రు 8/- ఖరీదు రు 72/- అని పెచ్చిరం ఐదును గాన వెంటనే ఆర్డరు వెంపండి

Midland Trading Co, Ltd, P. Box 16605(c) Calcutta 4

వింకోలా

శీఘ్రమైన శ్వాస కష్టతను, కఫగుణీయము, కళ్ళ హీనతనుండును, ప్రయత్నమైన తలిగిరతను, నరములు ఆరోగ్యము లేక పోవుటకుగల కారణములుండును, మెదడుకు పుష్టి అలసట కలిగిస్తుదును—తిరిగి ఆరోగ్యకరమగా ఆరోగ్యము కలగించును.

మద్రాసు రేసులు 1951-52

జనవరి మీటింగు

శనివారము 12 జనవరి 1952 "గిండీ" కప్

మంగళవారము 15 జనవరి 1952 "శివగంగ" కప్

దక్షిణ రైల్వే

బెజవాడ స్టేషనునందు ఎస్కలేటర్ పార్లర్

బెజవాడ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం మీద ఒక ఎస్కలేటర్ పార్లరు (విశ్రాంతిశాల)ను నడుపుటకు దక్షిణ రైల్వే చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు దరఖాస్తులు స్వీకరిస్తారు ఈ దరఖాస్తులు మద్రాసు, పార్కుటౌన్ లో గల వారి ఆఫీసులో 31-1-1952 నాడు గాని అంతకు లోగా గాని చేరవలెను

మిగతా వివరములు కోరికపై తెల్పబడును.

కే ఎల్ క్రాఫర్డు, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు

దాతువర్ధని

ఉత్కృష్టమైనదనుటకు ప్రతి స్తమైనది కాక్లు కొప్పులు, బలహీనత, గుండెదడ మేహములు, వెక్కిళ్ళు, అతిమూత్రం మొ॥ బాధలు ఇంద్రియమును వృద్ధిచేసి అధిక సంతోషగతిని కిస్తుంది ధర రు 4-12, పి పి రు 0-14.

వైద్య దూషణుంటు సుబ్రహ్మణ్యం ఇండియన్ మెడిసిన్ హౌస్ బకింగ్ హాంపేట - విజయవాడ 2 (ఆంధ్ర జాతీయ వైద్య)

మద్రాస్ పార్కు ఫెయిర్ & ఎగ్జిబిషన్

ఎస్. ఐ. ఏ ఏ గ్రౌండ్సు, పీపిల్సు పార్కు.

నాటక ప్రదర్శనములు

తూర్ తమిళ్ కళా విద్యార్థుల

టి. కె. ఎస్. సోదరులు

8-1-52 సా. 6-30 గం "ఇన్ స్పెక్టర్"

9-1-52 సా. 6-30 గం. "వైఫ్" (భార్య)

10-1-52 సా. 6-30 గం. "రక్తపాశం"

ప్రవేశము అణాలు రు మాత్రమే. వినోదములు ఉచితము

Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, Madras.

రేడియో

జనవరి 9 బుధవారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వరె 7 30 మద్రాసు వరె 8 ఆంగ్లమున వా॥

మ॥ 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు ప్రవచనములోని సముద్ర మార్గములు పనిపిక్ సముద్ర మార్గము ప్రవంగం వ్యాయామ పాఠశాల దినచర్య 1 మద్రాసు (బి) వరె 1-30 మద్రాసు (ఎ) వరె 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 2 మద్రాసు (బి) వరె 2 15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు ఆరోగ్యము సమస్యలు భూమి ప్రవంగం హిందీపాఠము 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు పురాణగారథ త్రిపుర దహనము ప్రవంగం పాపెకలు కథలు పద్యములు పేద్యం పాఠానికిరాదు ప్రవంగం సంగీత పాఠము

సా॥ 5-30 కె వంకటదేవి వీణ 5-50 బనంపూడి వెంకటేశ్వరరావు 6-10 పాపిక ప్రకటనలు వాతావరణము 6-20 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 6-30 గ్రామము కార్యక్రమం విజ్ఞానపుధోగల నమిక రాదిరావుపాడు పల్లెగీతం విశేషాలు ప్రకటనలు ధరలు వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామము కార్యక్రమం అయోధ్యా వర్ణనము మొల్ల రామాయణము పురాణ కాండేపం ఎ కొండయ్యశాస్త్రి 7-30 సంగీత కథలు 7-45 కాలవక్రము అంతర్జాతీయ వ్యవహారాల సమీక్ష రాదిమళ్ళ జగన్నాథరావు 8 కె వంకటదేవి వీణ 8-15 రాగం తానం పల్లవి మంగళంపల్లి బాలమురళీ కృష్ణ 9 ఆంగ్లమున వా॥ 9 15 శ్రోతల కోరిక పాటలు (బి) 9 30 ముగింపు

మద్రాసు (ఎ)

ఉ॥ 7 ప్రాగతము 7-30 టి జి లింగప్ప వీణ 8 ఆంగ్లమున వా॥

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు తమిళమున 1-30 గీతమంజరి (బి) 1-40 హిందీలో వా॥ 1-50 వీణ సంగీతం (బి) 2 10 (బి) వరె 3-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు తమిళమున 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు తమిళమున

సా॥ 5-30 ఎస్ హనుమంతరావు ఎ. ప్రాస్ 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 కోయంబత్తూరు కథలు 7 వీణ సంగీతం (బి) 7 30 జంత్ర సమ్మేళనం 7-45 తమిళము ప్రవంగం 8 వందరత్న కీర్తన 8-15 ఎ ఆర్ మందరం 9 ఆంగ్లమున వా॥ 9-15 ఆంగ్లమున ప్రవంగం 9-30 (బి) వరె 10-30 ముగింపు.

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మదురమతి అయ్యర్ (బి) 7-30 (ఎ) వరె

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 గీత మాలిక (బి) 1-30 ఆంగ్లమున వా॥ 1 40 వీణ సంగీతం (బి) 1-50 తెలుగున వా॥ 2 వీణపై విద్వాంసులు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు

సా॥ 5-30 (ఎ) వరె 6-20 పాయం సంగీతం (బి) 6 30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 (ఎ) వరె 7-45 నెత్రకవనము శక్తి ప్రవంగం 8 హార్మోనియం (బి) వినోద కార్యక్రమం 8-30 (ఎ) వరె 9-30 పిఠాపురం పద్మనాభయ్య కారినెట్ 10 కాపీయ సంగీతం 10-30 ముగింపు

హైదరాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 తెలుగు హిందీలో వేద కార్యక్రమ సమీక్ష 7 20 కాపీయ సంగీతం 7 50 కవరి 8 ఆంగ్లమున వా॥ 8-15 అయ్యర్ కాస్సూరి 8 30 గీత 8-40 కవరి

మ॥ 12.30 రికార్డులు 1-30, ఆంగ్లమున వా॥ 1-40 సంగీతము (బి) 1-50 తెలుగున వా॥

సా॥ 5 30 హిందీలో పిల్లల కార్యక్రమం 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు 6 20 గీత 6 35 మ॥ంగళ 6-45 గ్రామసీమ 7 తెలుగున వా॥ 7-15 గ్రామ సీమ 8-15 ఆంగ్ల ప్రవంగం 8-45 వయోలిన్ 9 ఆంగ్లమున వా॥ 9 15 హిందీలో వా॥ 9 30 ఉర్దూ వాణి 10 ఎస్ ఆర్ తోడి 10-15 ముగింపు

తిరుపతి దేవస్థానం కోఆపరేటివ్ స్టోర్సు ఎన్నికలు

తిరుపతి జనవరి 8 తిరుపతి దేవస్థానం కోఆపరేటివ్ స్టోర్సుకు యిటీవల జరిగిన పర్యవధ్య సమావేశంలో, శ్రీయుతులు, పి గోవిందయ్య పి మునిస్వామిరెడ్డి, ఐ సూర్యనారాయణయన్ సుబ్రమణ్యం, ఆర్ వి సుబ్బారావు, కుప్పిరెడ్డి, డైరెక్టర్లుగా ఎన్నికైనారు వీరు 8 సంవత్సరాలపాటు ఆ పదవులలో ఉంటారు (స్వ. వి)

ఆంధ్రదేశంలో ఎన్నికల ప్రచారకోలాహలం

వివిధపార్టీల ప్రచార ధోరణి వివరాలు

అనంతపురం నియోజక వర్గమునకు కాంగ్రెసు టికెట్టుపై శ్రీ నీలం సంజీవరెడ్డి గారు తన భావమరది శ్రీ తిరియెల వాగిరెడ్డిగారితో పోటీ చేస్తున్నారు ప్రజాపార్టీ తరపున ఎ నారాయణప్పగారు కూడా సంజీవిరెడ్డి గారితో పోటీచేస్తున్నారు ఈ నియోజకవర్గంలో అనంతపురం కదిరి పామిడిగ్రామం పోటర్లు జనసంఖ్యలో పెద్దది అందుచేత ఈ గ్రామంలో ఒక సెలక్రితం కాంగ్రెసు కార్యాలయం తెరవబడినది ఆ కార్యాలయానికి శ్రీ బి ఎస్ ఈశ్వరయ్యగారిని అధ్యక్షులుగా నియమించి వారి అధ్యక్షతన ఈ గ్రామానికి చుట్టుపున్న పల్లెలలో కాంగ్రెసు ప్రచారం జరుపబడుతున్నది

ఇంతవరకు సుమారు 50 పల్లెలకు పైగా పల్లి కరపత్రాల ద్వారాను, ఉపన్యాసాలద్వారాను ప్రచారం చేయబడినది ఈగ్రామంలో యింతవరకు మూడు బహిరంగసభలు జరుపబడినవి అందులో శ్రీ నీలం సంజీవిరెడ్డి, అల్లూరు సత్యనారాయణరాజు, శ్రీమతి రాజ్యంనీస్సా, కె లక్ష్మయ్య శెట్టి, కె కృష్ణమూర్తిరావు, వై ఎస్ ఈశ్వరయ్య, టి జి. రమణరావు మొదలగువారు కాంగ్రెసు ప్రణాళికను కాంగ్రెసు ప్రభుత్వం ప్రజలకు చేసిన మేళ్ళను గురించి చెప్పారు

హిందూపురంలో

అధ్యక్షులు శ్రీ పెద్దహనుమంతరాయ తిరువారి ఎన్నికల ప్రచారంలో మరొకఘట్టం ప్రారంభమైనట్లు ఊహించవచ్చు అనంతపురంజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కల్లూరు సుబ్బారావు గారు తాలూకా, పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీయుతులు యం. శంకరనారాయణస్వామి, కె ఆర్. సత్యనారాయణ గారలున్నూ కాంగ్రెసు అసెంబ్లీ అభ్యర్థి శ్రీ జి శివశంకరరెడ్డి తదితర ప్రముఖులు ఎన్నికల ప్రచారాన్ని ఉధృతంగా జరిగిస్తున్నారు పట్టణ ఎన్నికల పంచాయతీ సభ్యులు, సేవాదళ సభ్యులు పెద్దహనుమంతరాన్ని పూరూరా, వాడ వాడలలో తిరిగి ప్రతి ఓటరుకు అందజేయడానికి విధి విరామంలేకుండా కృషి చేస్తున్నారు. సైకిళ్లపై విద్యార్థి దళమువారు పల్లె పల్లె హనుమంతరాయుడు విద్యార్థి మలు, మహిళా సంఘమువారు ఇంటింటికి వెళ్లి ప్రతిస్త్రీ ఓటరును సందర్శించి కాంగ్రెసుకు ఓటుచేయ వలసిందిగా అర్థిస్తున్నారు.

పత్తికొండ

3 వ తేదీ పాయంత్రం ప్రత్తికొండ తాలూకా కాంగ్రెసు యూజనూర్యమున, కాంగ్రెసు గుర్తుగల "కాడి యెద్దు"లను మేళ, తాళ ధ్వజవలతో బ్రహ్మాండంగా ఊరేగించారు కొండ పేరిలో జరిగిన బహిరంగసభలో శ్రీ కదవం శంకరకర్మగారు కాంగ్రెసుకే ఓటు వేయవలెనని, అదియే దేశ సౌభాగ్యానికి పెట్టని కోటయని ఉద్బోధించారు

జమ్మలమడుగు

యస్ ఖాదర్ యోదిన్ సాహెబ్ కాంగ్రెసు అభ్యర్థి శ్రీటి పుల్లారెడ్డి వి. కొండారెడ్డి గారలు హిందూ ముస్లిమ్ సోదరులు యాదవస్మారిణీ కాంగ్రెసును బలపర్చవలెనని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఈ తాలూకా దొమ్మర నంద్యాల, కాదరాబాద్, కేపరాల గ్రామములలో కాంగ్రెసు అభ్యర్థి టి పుల్లారెడ్డి గారిని, తాలూకా కాంగ్రెసు సంఘ అధ్యక్షుడు, వి యస్ వంకటరెడ్డి యింక కొందరు కాంగ్రెసు ఆశయాలను యీ అయిదు సంవత్సరములలో కాంగ్రెసు ప్రభుత్వం జరిపిన ప్రజాహిత కార్యక్రమాలు వివరపరచారు

తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం జనవరి 4: నేటివరకు కాంగ్రెసు బాధ్యతి వహించి పరిపాలన సాగించింది. ఇక ముందు కూడా బాధ్యతి వహించవలసివుంది ఏ వాగ్దానములు చేసినా బాధ్యతతో చేసి వాటిని నెరవేర్చుతుంది కాని యెన్నికల ముందు అనేక పార్టీలు వచ్చి అదరగ సాధ్యం కాని వాగ్దానాలు చేయవచ్చును. ఎన్నికల తదనంతరం ఆ పార్టీలు నామ రూపాలు లేకుండా పోవచ్చును ఏ తుదా నికైనా ప్రజాబాహుళ్యమునకు జవాబు చెప్పగల సంస్థ కాంగ్రెసు ఒక్కటే దేశానికి స్వాతంత్ర్యము వచ్చినతర్వాతి దేశవిభజన, కొందరికలు సమస్యలు, మొదలైనవన్నీ ఎదుర్కొని పరిష్కరించి వచ్చింది ఏపార్టీ అధికారం స్వీకరించినా ఒక్క రోజులో మార్చుతీసుకురావటం దురర్థము క్రమంగా దేశాభివృద్ధికి కావలసిన పంచవర్ష ప్రణాళికలను తయారుచేసి, తద్వారా ప్రజలను నిర్మించుకోవాలి వట్టి వివాదము చేసినంత మాత్రమున పనులు జరుగవు" తాడేపల్లిగూడెం నియోజకవర్గము నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేస్తున్న చింతలపాటి సీతారామచంద్రవరప్రసాద్ మూర్తి రాజుగారు తమ నియోజకవర్గములోని గ్రామాదులను పర్యటించిన సందర్భమున ఏర్పాటు చేసిన బహిరంగ సభలలో యిలా వివరిస్తున్నారు తిరుపతిలో మేళవాద్యాలతో ఊరేగింపుతో ఊరేగించారు కాంగ్రెసుకు మూర్తి పక్షం కారణము యిస్తామని గ్రామస్థులు వాగ్దానాలు చేశారు.

పోలింగు తేదీ సమీపిస్తున్న కొద్దీ ఎన్నికల ప్రచారం చరమస్థాయిని అందుకొంటున్నది రాత్రిం బగలు పోటి చేస్తున్న ఉభయపార్టీలు విశేషంగా ప్రచారం సాగిస్తున్నారు తాడేపల్లి గూడెం నియోజకవర్గంలో పోటర్లు 62622 అలంపురం నియోజక వర్గంలో 68048 పోటర్లు వున్నారు పోటీ చేస్తున్న అభ్యర్థులు ప్రచారంలో అనేక మార్గాలు అవలంబిస్తున్నారు బహిరంగ సభలు, బుర్రకథలు, మొదలైనవి సర్వత్రా ప్రచార సాధనాలు శబ్దగ్రహణ యంత్రముల ద్వారా కాంగ్రెసు లోగడ చేసిన ప్రజాసేవనూ ముందు చేయబోయే కార్యక్రమాలను వివరిస్తూ ఈనాడు ఘనం వాంఛించేది సమర్థవంతమైన నాయకత్వం కాబట్టి కాంగ్రెసును బలపర్చవలసిందని ప్రచారం చేస్తున్నారు తమ పార్టీ అధికారంలోనికి వస్తే, "ఆంధ్రరామ్రీ సమస్య" "రామపాదసాగర ప్రాజెక్టు" మొదలైనవి, ప్రజాభ్యున్నతికి కావలసిన కార్యక్రమాలను అమలుచేస్తుందని, ప్రజాపార్టీ తీవ్రప్రచారం చేస్తోంది. అలంపురం నియోజక వర్గంలో కమ్యూనిస్టు పోటీనుంచి విరమించి ప్రజాపార్టీ అభ్యర్థిని బలపర్చుచూ, కాంగ్రెసు సుబ్బరాయుడు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు

కంచికచర్ల

ఈ నియోజకవర్గంలోని త్రిలోచకపురంలో యీ 3 వ బహిరంగసభ జరిగినది కుదరవల్లి విశ్వేశ్వరరావుగారు ప్రసంగిస్తూ కాంగ్రెసు ప్రభుత్వం అధిక ఆహారోత్పత్తికి 590కోట్ల రూపాయలతో 135 ప్రాజెక్టులు ప్రారంభిస్తే కమ్యూనిస్టులు ఆహారాన్ని కాశనం చెయ్యడం పొగిస్తున్నారన్నారు కాకాని వంకటరత్నంగారు ప్రసంగిస్తూ యితర పార్టీలవలె కాంగ్రెసు బాధ్యతారహితంగా మాట్లాడదని చెప్పారు కాంగ్రెసుకే పోట్లిచ్చి సుభిక్షాన్ని సాధిద్దామన్నారు. సభానంతరము నవాబుపేట బాలికాదళం వారు బుర్రకథ చెప్పారు

కరి 81 వ విజయవాడలో పచ్చిపులుసు సుబ్బారావుగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో రాజ్యం సిన్హాగారు (విజయవాడ పార్లమెంటు అభ్యర్థిని) ప్రసంగిస్తూ మనదేశంలో దారిద్ర్యమొదట యుద్ధం ప్రకటించాలని అంతర్జాతీయ ప్రభుత్వం వ్యక్తుల జీవితాలలో అవసరంగా జోక్యం కలిగించుకుంటుందని భావించ రాదనీ అన్నారు. దేశంలో అంతర్విప్లవము తీసుకురావటానికి మతతర్గప్రతీపశక్తులు చేసిన ప్రయత్నాలను తమ్మువేసి దేశాన్ని సమైక్యం చేసిన ఖ్యాతి కాంగ్రెసుకు దక్కిందన్నారు

మగుపిళ్ళ చిటిగారు ప్రసంగిస్తూ (విజయవాడ అసెంబ్లీ అభ్యర్థి) కార్మికులకు రైతులకు కాంగ్రెసు చేసిన మేలును వివరించారు. అదేరాత్రి గొల్లపూడిలో జరిగిన బహిరంగసభలో పైవాయకులిద్దరూ కాంగ్రెసు ప్రణాళికలను వివరించారు

4 వ తేదీ రాత్రి కంచికచర్ల నియోజకవర్గంలోని గంగినేనిలో జరిగిన బహిరంగసభలో కాకాని వంకటరత్నంగారు ప్రసంగిస్తూ దేశాన్ని సుభిక్షాన్ని చేయడానికి కాంగ్రెసుకు కావాలిగాని నినాదాలు పనికిరావని దేశం దొడుర్కొన్న కష్టాలదృష్ట్యా కాంగ్రెసు పాధించిన విజయాలకు గర్వపడవచ్చువన్నారు

కుదరవల్లి విశ్వేశ్వరరావుగారు మాట్లాడుతూ వెంకటరత్నంగారు 24 పం॥రాల క్రితం జిల్లాబోర్డు అధ్యక్షుడి పదవి స్వీకరించినప్పుడు జిల్లాలో నున్న 89 హైస్కూళ్ళను యీనాడు 74 వరకు అభివృద్ధి చేశారన్నారు. ఆదర్శవంతమైన కాంగ్రెసు పంచవర్ష ప్రణాళికను అమలుజరిపే యిటువంటి నిస్వార్థప్రజాసేవకులను యెన్నుకొని అమలుజరుపుటకు చూడవలసిందన్నారు.

వెంటికల్లు, పక్కలంపేట, మున్నలూరు, అమరవరం పెండ్యాల కోటికలపూడి గ్రామాదులలో 28 29-30 తేదీలలో దమ్మాలపాటి వంకటప్పయ్య, కోవూరు రాజయ్య, బుడ్డి తిరుపతియ్య, దొడ్డపనేని బుచ్చిరామయ్య నన్నపనేని వంకటసుబ్బయ్య, ఇల మోతు వంకటప్పయ్య, బుడ్డి వంకట నర్సయ్య, చింతల అర్చయ్య, బత్తుల కోటయ్యగార్లు పై గ్రామాదుల్లో కాంగ్రెసుకు ఓట్లు యివ్వవలసిన అవశ్యకతనుగురించి చెప్పారు. ప్రతి గ్రామములోను నవాబుపేట బాలికలు స్త్రీలూ జీవితచరిత్ర బుర్రకథ చెప్పారు.

బందరు వోటరులకు ప్రముఖుల విజ్ఞప్తి

బందరు, జనవరి 4 "జాతీయ అంతర్జాతీయ రంగాలలో ప్రస్తుతం పొడమూపుతున్న ఒడుదుకులవలనుండి దేశమును ఒడ్డెక్కించగల సుస్థిర ప్రభుత్వమును స్థాపించగల అఖిల భారతి జాతీయ పక్షము ఒక్క కాంగ్రెసే ప్రతిపోక్కరూ తమ వోటును కాంగ్రెసు అభ్యర్థులకే యివ్వవలసిందిగా ప్రార్థిస్తున్నాము" అనే ముగింపుతో కూడిన ఒక విజ్ఞప్తిని బందరు అసెంబ్లీ నియోజకవర్గ వోటర్ల నుద్దేశించి యీ నియోజకవర్గములోని పాదాపు 50 మంది ప్రముఖులు చేసియున్నారు. ఈ విధముగా పంతకము యేర్పడిన పార్టీలను నిర్వీర్యం చేయడానికి కాంగ్రెసు పంచధర్మమని ఉద్బోధించారు.

మంగళగిరి

ఈ నియోజక వర్గంలో ఎన్నికల తేదీ సమీపిస్తున్నందున కాంగ్రెసు కృషికార్లు, కమ్యూనిస్టుపార్టీల ప్రచారం తీవ్రముగా జరుగుచున్నది కాంగ్రెసు, కృషికార్లు పార్టీ వారు కార్లకు దూరదర్శన యంత్రములు అమర్చి గీతాలు పాడుతూ పుస్తకములు చేస్తూ రమణమ సిద్ధాంతాలు చెప్పుతూ కోలాహలముగా నినాదాలు చేస్తున్నారు కమ్యూనిస్టు, కాంగ్రెసు, కృషికార్లు పార్టీ యీ ముగ్గురిలో చాలా పోటీ కనుపడుతున్నది మిగతా ప్రజాపార్టీ, స్వతంత్రులు తరపున ప్రచారము జరుగుతున్నట్లు ఎక్కడా కనిపించటంలేదు కాంగ్రెసు వాలంటీర్లు యీ రోజు మొదలుకొని కొన్నిజట్లుగా బయలు దేరి జండాలు ధరించి నినాదములు చేస్తూ గొప్పగా ప్రచారము చేయుచున్నారు కాంగ్రెసు తప్పక గెలుస్తుందని కాంగ్రెసువారు, లోకపార్టీ జయిస్తుందనీ వారూ, కమ్యూనిస్టు పార్టీ జయిస్తుందని వీరూ చెప్పుకొంటున్నారు. (స్వ. వి)

మంగళగిరిలో రంగాగారి ప్రచారం

మంగళగిరి, జనవరి 8 ఆంధ్రరైతు కూలీ ప్రజాపార్టీ నాయకుడైన ఎన్ జి రంగాగారు పెదపడ్లపూడి, నూతక్కి కొప్పురావూరు గ్రామములలో బహిరంగసభలు జరిపి కంట్రోల్సు విధానమును ఖండిస్తూ ప్రసంగించారు ప్రజాసమస్యలు తీర్చుటకు తమ పార్టీ పూనుకొని ప్రజలకు తండ్రి, గుడ్డ నివాస సౌకర్యాలు గలుగజేయగలదని చెప్పి తమ పార్టీ అభ్యర్థులకే వోటు చేయమని ప్రజలను కోరారు

వేపూరు

1 తేదీ రాత్రి ఏలూరు నియోజకవర్గంలోని వేపూరు గ్రామంలో డాక్టరు మూల్పూరు రంగయ్యగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది

పం. గోదావరిజిల్లా హరిజన సాయకులు పక్కాచిన వెంకయ్యగారు సభలో మాట్లాడుతూ, "కాంగ్రెసు ప్రభుత్వం హరిజనులకు చేసిన సౌకర్యములనుగురించి చెప్పి జేళంలో కాంగ్రెసు ఒక్కటే వెనుకబడిన జాతులందరికీ ప్రాతినిధ్యం వహిస్తున్నదని కాంగ్రెసుకే హరిజనులంతా ఓటుచేయాలని చెప్పారు

తరువాత డాక్టరు రంగయ్యగారు కాంగ్రెసు స్వాతంత్ర్య సముపార్జనలో చేసిన త్యాగాలను ప్రస్తావించి స్వాతంత్ర్యపోరాటంలో తాము అనుభవించిన కష్టనష్టాలను వివరించి ఈ నియోజకవర్గంలో ఈ రోజున స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తున్నవారు దేశానికి మేలు చేకూరుస్తామనడం ఎన్నికలలో పాల్గొనడం హాస్యాస్పదమనిఅన్నారు అటువంటివారికి ఓటిచ్చి ఓటుహక్కు దుర్వినియోగ పర్చవద్దని విజ్ఞప్తిచేశారు.

తమజపల్లి

ఈ గ్రామములో 1వ తేదీ పాయంత్రము బహిరంగ, బుర్రకథ జరిగినది

హరిజన వెంకయ్య, ద్వారం వారి రెడ్డి, యల్లాయగారలు కాంగ్రెసు ఆశయాలనుగురించి సభలో మాట్లాడారు. అదేరాత్రి తిమ్మాపురంలో జరిగిన సభలో వాగ మద్దులేటిరెడ్డి, వెంకటశేషయ్య, కంతా వెంకటశేషయ్య గారలు ఉపన్యసించారు

దివి నియోజకవర్గము

3 వ తేదీన శ్రీ కొల్లిపర వెంకటరమణయ్యనాయుడు, శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, తుమ్మల కృష్ణారావు, యార్లగడ్డ కృష్ణారావు, కొలిపాక వీరభద్రరావు, మారెంపాటి వెంకటకృష్ణయ్య ప్రభృతులు ఘంటసాలపాలెం, కొడాలి, చిట్టూరు గ్రామములలో యింటింటికి తిరిగి చిన్న చిన్న సభలు జరిపి విన్నలను పెద్దలను కలుసుకొని ఓటను కాంగ్రెసుకే యివ్వవలసినదిగా అర్థించారు చల్లపల్లిలో శ్రీ మారెంపాటి వెంకటకృష్ణయ్య గారి ఆవరణలో కాంగ్రెసు కార్యకర్తల సమావేశము జరిగినది సభలో శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు నేటినుండి పోలింగు అయ్యేవరకు కార్యకర్తలు కంటికి రెప్పలవలసిన విధులను గూర్చి వివరముగ చెప్పారు

తరువాత నిరందరూ కలిసి పురిటిగడ్డ, యార్లగడ్డ, వెలువోలు గ్రామములలోని పెద్దలను కలుసుకొని ఓట్లు కాంగ్రెసుకే యిప్పించ వలసిని విజ్ఞప్తి చేశారు. రాత్రి శ్రీ కాపుకాలంలో బహిరంగసభ రాజకీయ బాధితుడైన శ్రీ అటూరి శ్రీ రాములుగారి అధ్యక్షతన జరిగినది సభలో గొట్టిపాటి బ్రహ్మయ్యగారు కాంగ్రెసు చరిత్ర చెప్పారు. తర్వాత రమణయ్యనాయుడు గారు కాంగ్రెసు యొక్క మహాకార్యములను గూర్చి చెప్పుచూ దేశములో యికముందు జమీందారులు సామరూపములు లేకుండా పోయి వ్యవసాయ సంస్కరణల బిల్లులు వచ్చునని, అంగుబల్ల మీగు జమీందారులకు జడియ పక్కర లేదని చెప్పారు.

2 వ తేదీని శ్రీ వేముల కూర్మయ్య, ఏలేశ్వరపు కృష్ణమూర్తి, పాదర్ల జానన్న, కోనూరు రత్తయ్య, సిద్ధివేని వెంకట సుబ్బారావు, అట్మూరి జానకీశ్వరరావు, వేమూరి జానయ్యమూర్తి, కోనూరి శ్రీనివాసరావు ప్రభృతులు కాంగ్రెసు నాయకులు జయపురం, పాలెంపాలెం, గొంది, పిట్టలంక విశ్వనాధపల్లి గ్రామములలో వర్గముల వారీగాను, కులముల వారీగను ఓటర్లను కలుసుకొని ఓట్లను కాంగ్రెసుకే ఎందుకు వేయవలయునో వివరించి ఓట్లను కాడికిగట్టిన ఎడ్లగుర్తుగల పెట్టెలో వేయమని కోరినారు. బహిరంగ సభలో పేరుల కూర్మయ్య కాంగ్రెసు ప్రభుత్వము ముఖ్యముగా హరిజనులకు చేసిన ఆపారమైన సేవనుగురించి వివరపరిచారు.

తెనుకు నియోజకవర్గం

తెనుకు పట్టణంలో ఎన్నికల ప్రచారం మమ్మరంగా సాగుతున్నది. పట్టణంలో ఏగోడలు చూచినా, ఏయింటి తలుపులు చూచినా "కాంగ్రెసే మీ వోటు" "ఎన్నికలగుర్తు ఎడ్లజత" "ప్రజాపార్టీకే మీ వోటు, గుర్తు గుడిసె" గల బొమ్మలతో కళకళలాడుతోంది యీనాడు కమ్యూనిస్టుపార్టీవారు వారు ఆక్రమించగా మిగిలిన ప్రాంతాల్లోను వారినివాదాలున్నూ చోట పైకి క్రింద తిండి గుడ్డకతువు పోవాలన్నా, ఆంధ్రరాష్ట్రం కావాలన్నా మీవోటు కమ్యూనిస్టులకేనంటు వ్రాస్తూ మెయిన్ రోడ్డుమీద పెద్దపెద్ద అక్షరాలతో కమ్యూనిస్టుపార్టీకే మీవోటంటూవారు కొత్త ప్రాంతాన్ని ప్రచారసాధనంగా ఉపయోగించారు ఈ అక్షరాలు చూచినవెంటనే గుర్రబ్బళ్లు ఎద్దుబళ్లు తెరిచి అక్కడేఆగిపోవడం గమనార్హం పోలీసులుకూడా కమ్యూనిస్టులకూ దిక్కరోడ్లు ఆక్రమించారు.

ఇంటింటికి ప్రచారం

తెనుకులో ప్రతి ఇంటికి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ చిట్టూరి సుబ్బారావు చౌదరిగారు శ్రీయుతులు తిల్లాప్రగడ నాగరాజు, విస్సంశెట్టి మూర్తిబత్తం, గాదె వల్లయ్య, వల్ల పరమేశ్వరమూర్తి, మల్లివతిన్నిం, ఈమని వెంకట్రాయుయ్య, సూరవరపు సూర్యారావు, పరిమిశాతిలు, పేరిదర్ల పత్తిరాజు, పంగుల మహాలక్ష్మి, బళ్ళ సింహబలుడు, చిల్లుతిమ్మనాయుడు, బంగారు సోములు, శివయ్య, బండారు రాజా, సుంకర పతెయ్య, వాసా పద్మనాభం, తిడింటుంట బుచ్చెయ్యరావు మొదలగు ఆయా పేటపెద్దలు వెంటరా తెనుకులోని ప్రతి ఇంటికివెళ్ళి కాంగ్రెసుకే వోట్లిచ్చి బలపర్చవలసినదిగా అభ్యర్థిస్తున్నారు

ప్రజాపార్టీ అభ్యర్థి శ్రీ చిట్టూరి ఇంద్రయ్యగారు శ్రీ మళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్, పల్లజర్ల వీరభద్రరావు, చిట్టూరి వెంకటరత్నం; పాదండ్ల కృష్ణమూర్తి, యిర్రమిల్లి వెంకటరలం, అయ్యగారి వీరేశ్వర్రావు, సంకురాత్రి సుబ్బారావు ప్రభృతులతో ఆంధ్రులంతా, ప్రజాపార్టీకే ఓట్లిచ్చి గెలిపించ వలసినదిగా ఇంటింటికీపోయి ఓట్లు అర్థిస్తున్నారు.

పార్టీ మెంటు అభ్యర్థి విశ్రమతి జోడగం అమ్మన్నరాజా కాంగ్రెసు అభ్యర్థితో తెనుకు నియోజకకాంగ్రెస్ అభ్యర్థితో తూర్పు విప్పర్రు; అన్నవరప్పాడు, వేల్పూరు, ఉసులుమర్రు; ఖండవల్లి; ఖండేక, కాపవరం గ్రామములు తిరిగి కాంగ్రెసును గెలిపించవలసినదిగా గ్రామస్థులను అభ్యర్థించారు

పెనుగొండ నియోజకవర్గంలో వివిధ పార్టీల ప్రచారం

పెనుగొండ, జనవరి 4: పెనుగొండ నియోజక వర్గములో కె యల్ పి, కాంగ్రెసు పార్టీల ప్రచారం విరివిగా సాగుతోంది ఉభయపార్టీలవారు ప్రతి రోజు బుర్రకథలు, సభలు జరుపుచు వారివారి ప్రణాళికను వివరీకరించుచున్నారు

3 వ తేదీ ఉదయం లింగి గ్రామములో ప్రజాపార్టీవారు ఒక ఊరేగింపు జరిపారు. ఆ రాత్రి పెనుమంట్రలలో కమ్యూనిస్టు, ప్రజాపార్టీవారు బహిరంగసభ జరిపారు. (స్వ వి)

అమెరికను విమాన ప్రమాదం

5 గురి మరణం

ఘంటసుపుడ్ (లాంకాస్ట్రెస్) జనవరి 8: ఇక్కడి విమానాశ్రయంలో నేలమీద సైనికశాఖ తాలూకుడబోటా. విమానము నిలచిఉండగా ఫిరంగులతో ఆమర్చబడిన నెప్‌టూన్ విమానమొకటి నేలమీదకు దిగుతూ అడబోటా విమానానికి డీకొట్టుకుంది బ్రహ్మాండమైన వేగంతో దానినికూడా యీడ్చుకొని